తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
గురువారం
12 డిసెంబర్ 2024
పేజీలు : 08



## సింగరేణి దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

రామగిరి, డిసెంబర్ 11(జనంసాక్షి) :
డిసెంబర్ 23న నిర్వహించే సింగరేణి దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. సంబంధిత గనుల, విభాగాల అధికారులతో బుధవారం జి.యం.కార్యాలయం నందు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో అదేవిధంగా వివిధ గనులు, విభాగాల్లో నిర్వహించాల్సిన సింగరేణి దినోత్సవ వేడుకలకు సంబంధించి ఏర్పాట్లపై దృష్టి సాధించి వేడుకలు విజయవంతం అయ్యే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్ రెడ్డి, ఎస్వోటుజిఎం లు జి. రఘుపతి, బండి సత్య నారాయణ, ఏరియా ఇంజనీర్ వై.వి. శేఖరబాబు, ఫైనాన్స్ ఏజీఎం పి.శ్రీని వాసులు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్



యం.రామ్మోహన్, ప్రాజెక్ట్ అధికారులు సి.హెచ్.వెంకట రమణ, జె.రాజశేఖర్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, అధికారులు కె.చంద్రశేఖర్, రాజేంద్ర కుమార్, కాశీ విశ్వేశ్వర రావు, కె.ఐలయ్య, పి.రాజారెడ్డి, ఆర్.రాజేశ్వరి, షబ్బీరుద్దీన్, గుర్రం శ్రీహరి, వివిధ గనుల విభాగాధిపతులు, సంక్షేమ అధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువకులకు ఉద్యోగ అవకాశాలు..

### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్..

**గంభీరావుపేట డిసెంబర్ 11 (జనంసాక్షి):**



జిల్లాలో ఔత్సాహిక నిరుద్యోగ యువకులకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో, ఉచిత భోజనం, వసతితో మూడు నెలల పాటుగా సీసీటీవీ ఇన్స్టాలైజేషన్ లో భాగంగా సాఫ్ట్ స్కిల్స్, బేసిక్ కంప్యూటర్ పై ఉచిత శిక్షణ ఇచ్చి నైపుణ్యాలు పెంపొందించి హైదరాబాద్, కరీంనగర్, వరంగల్ వంటి నగరాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ బుధవారం రోజున ఒక ప్రకటన జారీ చేశారు. ఔత్సాహిక నిరుద్యోగ యువకులకు 10th సర్టిఫికేట్ తో స్థానిక,పోలీస్ స్టేషన్లో గురువారం నుండి ఆదివారం రోజు సాయంత్రంలోగా పెరు నమోదు చేసుకోవాలని తెలిపారు.

## సీఎం కప్ తో గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం

మంథని, (జనంసాక్షి) :



గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను ప్రోత్సహించడానికి సీఎం కప్ క్రీడలను నిర్వహించడం జరుగుతుందని కమాన్ పూర్ ఎంపీడీవో లలిత అన్నారు. పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో బుధవారం సీఎం క్రీడలను ప్రారంభించారు. ఇందులో కబడ్డీలో పోటీలు వాలీబాల్ 18 సంవత్సరాల లోపు వారికి నిర్వహించడం జరిగింది. ప్రతిభ కనబరిచిన వారిని జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. అలాగే క్రీడల్లో గెలుపోటములు సహజమని ఓటమిని గెలుపుగా స్వీకరించి మరింత పోటీ పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి విజయ్ కుమార్, ఎంపీ ఓ భాస్కర్ కమాన్ పూర్, గుండారం పంచాయతీ కార్యదర్శులు రాజ్ కుమార్, బచ్చల భాస్కర్, పిఈటి రేణుక, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## దాడిని ఖండించిన ఖని ప్రెస్ క్లబ్..

**గోదావరిఖని, జనం సాక్షి:**
హైదరాబాద్ లోని జల్ పల్లిలో మంగళవారం రాత్రి సినీ నటుడు మోహన్ బాబు ఇంటి వద్ద జరిగిన సంఘటనను కవరేజ్ చేయడానికి వెళ్ళిన టీవీ 9 జర్నలిస్ట్ రంజిత్ పై మోహన్ బాబు దాడి చేయడాన్ని గోదావరిఖని ప్రెస్ క్లబ్ తీవ్రంగా ఖండిస్తున్నది. మంచు మనోజ్ తో పాటు జర్నలిస్ట్ లు ఇంటిలోకి వెళ్ళిన సమయంలో మోహన్ బాబు టీవీ లోగోను చేతిలోకి తీసుకుని జర్నలిస్ట్ పై దాడికి పూనుకున్నాడని, వార్త సేకరణలో ఉన్న జర్నలిస్ట్ పై మోహన్ బాబు ఇలా వ్యవహరించడం సరికాదని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పూదరి కుమార్, ప్రధాన కార్యదర్శి పందిళ్ళ శ్యామ్ సుందర్, ఉపాధ్యక్షులు మాదాసి శ్రీనివాస్, గసికంటి రవీందర్, మామిడి కుమారస్వామి, విలాసాగరపు శ్రీనివాస్, కోశాధికారి గడ్డం శ్యామ్ కుమార్, సీనియర్ జర్నలిస్ట్ లు ఎం.వంశీ, జక్కం మారుతి, అల్లెంకి లచ్చయ్య, వేల్పుల నారాయణ, కోల లక్ష్మన్, జక్కం సత్యనారాయణ, ఎ.రవీందర్ రెడ్డి, దయానంద్ గాంధీ, డి.మాధవరావు, కె.చంద్రశేఖర్ రెడ్డి, తగరపు శంకర్, కెఎస్ వాసు, ఇజ్జగిరి సమ్మయ్య, జీవన్ బాబు, పి.భిక్షపతి, పాలకుర్తి విజయ్ కుమార్, గోలి సమ్మిరెడ్డి, భైరం సతీష్, మామిడి సత్యనారాయణ, డి.చంద్రశేఖర్, గంట రవీందర్, మూల శంకర్, మ్యాజిక్ రాజా, తదితరులు పేర్కొన్నారు. జర్నలిస్ట్ పై దాడికి పాల్పడిన సినీ నటుడు మోహన్ బాబుపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## బిరుదు రాజమల్లు స్మారకార్థం రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తా



- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు
- సీఎం కప్ క్రీడా పోటీలను జెండా ఆవిష్కరించి

ప్రారంభించిన ఎమ్మెల్యే జయ రమణారావు



సుల్తానాబాద్,డిసెంబర్ 11(జనంసాక్షి) : రానున్న సంక్రాంతి సెలవులలో దివంగత మాజీ ఎమ్మెల్యే క్రీడాకారుడు బిరుదు రాజమల్లు స్మారకార్థం రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు సిద్ధం చేయాలని, అందుకు అవసరమయ్యే ఖర్చులన్నీ తానే భరిస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. బుధవారం స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో ఎంపీడీవో,దివ్యదర్శనరావు, మున్సిపల్ చైర్పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు ఆధ్వర్యంలో జరుగుతున్న, సీఎం కప్ క్రీడా పోటీలను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ స్వతహాగా క్రీడాకారులైన సీఎం రేవంత్ రెడ్డి క్రీడల పట్ల ఎంతో ఆసక్తితో క్రీడా రంగానికి బడ్జెట్ కేటాయించి ఆదర్శంగా నిలిచారన్నారు. విద్యార్థిని, విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలని, క్రీడలను చులకనగా తీసుకోవద్దని క్రీడల ద్వారా ఉద్యోగ రంగంలో రిజర్వేషన్లు కల్పించ బడతాయని స్పష్టం చేశారు. సుల్తానాబాద్ క్రీడలకు పుట్టినిల్లని, ఎంతోమంది క్రీడాకారులు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఉన్నారని స్పష్టం చేశారు. రానున్న సంక్రాంతి సెలవుల లో దివంగత కీర్తిశేషులు స్వతహాగా క్రీడాకారులు మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు స్మారకార్థం క్రీడా పోటీలు రాష్ట్రస్థాయిలో నిర్వహించాలని మున్సిపల్ చైర్పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు రవీందర్ చొరవ తీసుకోవాలని సూచించారు. గతంలో ఏ ప్రభుత్వం క్రీడా రంగానికి ప్రాధాన్యత ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడా రంగానికి పెద్దపీట వేస్తూ క్రీడాకారులను అంతర్జాతీయ స్థాయిలో ఎదిగేందుకు తోడ్పాటును అందిస్తుందని విజయ రమణారావు పేర్కొన్నారు. సీఎం కప్ క్రీడా పోటీలలో మండల స్థాయి నుండి జిల్లా, జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయి, రాష్ట్రస్థాయి నుండి, జాతీయ అంతర్జాతీయ స్థాయి వరకు క్రీడాకారులను తీర్చిదిద్దడమే సీఎం కప్ క్రీడా పోటీలని, గతంలో క్రీడా రంగం పట్ల పెద్దగా ఆసక్తి చూపక పోయేవారని, నేడు మాత్రం క్రీడ రంగం ఎంతో ప్రాధాన్యతతో కూడుకున్నదని, విద్యార్థిని విద్యార్థులు క్రీడ రంగంలో తమ ప్రతిభను కనబరచాలని విజయ రమణారావు సూచించారు. క్రీడ రంగాన్ని ప్రోత్సహించేందుకు తన వంతు సహకారం ఎప్పటికీ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మునిసిపల్ చైర్పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు,మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, ఎంపీడీవో దివ్య దర్శన్ రావు, డీఎస్ఓ సురేష్, సీఐ సుబ్బారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్, కుమార్ కిషోర్, అమీరిశెట్టి రాజలింగం, అమి రి శెట్టి తిరుపతి, బిరుదు కృష్ణ, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు రవీందర్, మోబిన్, రఫిక్, మాజీ ఎంపీటీసీ సభ్యులు పల్లె సురేష్, అబ్బయ్య గౌడ్, పెగడ పరుశ రాములు, తోపాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## మాజీ ఎంపిటిసి కుమారుడి పెళ్లి వేడుకల్లో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి

నాగిరెడ్డిపేట,డిసెంబర్ 11 జనం సాక్షి

మండలంలోని నాగిరెడ్డిపేట గ్రామ మాజీ జడ్పిటిసి సుధాకర్ కుమారుడు ప్రశాంత్ వివాహ వేడుకలు బంజారా తండా ఫంక్షన్ హాల్లో నిర్వహించగా అట్టి వివాహ వేడుకలకు మాజీ జెడ్పిటిసి ఉమన్నగారి మనోహర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా పలువురు నూరేళ్ల జీవితాన్ని ఆయురారోగ్యాలతో గడిపి జీవించాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీధర్ గౌడ్, నాయకులు వాసు రెడ్డి, నరసింహారెడ్డి, జీవరత్నం, లక్ష్మణ్, ఇమామ్, సురేందర్ గౌడ్,విట్టల్ గౌడ్,నగేష్, కిష్టాపూర్, శ్రీరామ్ గౌడ్,గండి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ గ్రామ కమిటీ అధ్యక్షులు



నాగిరెడ్డిపేట,డిసెంబర్ 11 జనం సాక్షి...

మండలంలోని జప్తి జాన్కంపల్లి,ఆచ్చాయపల్లి,లింగంపల్లి,గోలి లింగాల,పోచారం,వాడి,గ్రామాలతో పాటు అన్ని గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి మంజూరైన కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను బుధవారం ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,నాయకులు,కార్యకర్తలు ఇంటింటికి తిరిగి స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశానుసారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.మండలంలోని పేదప్రజలు తమ సమస్యలను మాదృష్టికి తెస్తే ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి తగిన సహాయము,రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి కార్యక్రమం మీ మీ ఇంటి వద్దకు అందేలా చూస్తామని గ్రామ కమిటీ అధ్యక్షులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు,నాయకులు,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## జర్నలిస్టులపై దాడి చేయడం హేయమైన చర్య..

**సినీనటుడు మోహన్ బాబు దాడిని ఖండించిన జిల్లా ఉపాధ్యక్షుడు..**

ఆర్మూర్, డిసెంబర్ 11 ( జనం సాక్షి):



వార్తలు కవర్ చేయడానికి వెళ్లిన మీడియా ప్రతినిధులపై సినీ నటుడు మోహన్ బాబు ఆవేశంతో జర్నలిస్టులపై దాడి చేయడం హేయమైన చర్య అని టి యు డబ్ల్యూ ఐజేయు జిల్లా ఉపాధ్యక్షుడు సంజీవ్ పార్దేం అన్నారు. సినీ నటుడు మోహన్ బాబు జర్నలిస్ట్ రంజిత్ చేతిలో ఉన్న లోగోను లాక్కొని వారిపై దాడికి దిగాడం సరైన పద్ధతి కాదని చెప్పారు. మరో పక్క మీడియా ప్రతినిధుల ఫోన్‌లను బౌన్సర్‌లు లాక్కున్నారన్నారు. మీడియా ప్రతినిధులపై మంగళవారం నటుడు మోహన్ బాబు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిచారు. మీడియా ప్రతినిధులకు మోహన్ బాబు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మోహన్ బాబు వీధి గుండాలగా ప్రవర్తించారని ఆయన మండిపడ్డారు. మీడియా స్వేచ్ఛకు భంగం కలిగించడం సరికాదని ఆయన హితవు పలికారు.మోహన్ బాబుపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని అయన డిమాండ్ చేశారు.మోహన్ బాబుపై పోలీసులు సుమోటోగా తీసుకొని తక్షణమే చర్యలు తీసుకోవాలని, లేదంటే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

# వకీల్‌పల్లి గనిలో ఘనంగా 55 వ వార్షిక రక్షణ పక్షోత్సవాలు





యైటింక్లయిన్ కాలనీ డిసెంబర్ 11 (జనంసాక్షి): ఆర్జీ-2 ఏరియాలోని వకీల్‌పల్లి గనినందు సింగరేణి స్థాయి 55వ రక్షణ పక్షోత్సవాలు నిర్వహించడం జరిగినది. ఇట్టి రక్షణ పక్షోత్సవాలకు ముఖ్య అతిథులుగా ¯ జీఎం హెచ్ఆర్ పోగ్రాం కన్వీనర్ హబీబ్ హుస్సేన్, ఆర్జీ-2 ఏరియా జియం బండివెంకటయ్య, జిఎం రక్షణ ఆర్జి రీజియన్ కేహెచ్ఆర్ గుప్తాలు హాజరై రక్షణ జెండాను ఆవిష్కరించటం జరిగింది. అనంతరం ఉద్యోగులచే రక్షణ ప్రతిజ్ఞ చేయించి రక్షణ పక్షోత్సవాల కార్యక్రమాన్ని ప్రారంభించటం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇట్టి రక్షణ పక్షోత్సవాలు సింగరేణి వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ రక్షణ వారోత్సవాలను ప్రతి సంవత్సరము మర్చిపోకుండా గుర్తుచేయుటకు ఒక సమీక్షా లాంటిదని ప్రతి ఒక్కరు రక్షణలో ముందుకు సాగుతూ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధిస్తేనే సంస్థకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. చేసే పనిలో చిన్న నిర్లక్షం కూడా పెద్ద ప్రమాదానికి దారితీస్తుందని రక్షణపై అవగాహనతో పనులు చేసి సంస్థ అభివృద్ధికి పాటు పడాలని తెలిపారు. రక్షణలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు ముఖ్య అతిధుల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయటం జరిగింది. సేఫ్టీ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించి రక్షణ మెరుగు పరుచుటకు ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలో గనిలో రక్షణ మెరుగుపరచుటకు తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి చర్చించారు. ఈ సమావేశంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యులు ఏజీఎం ఎం. కనకయ్య, ఎస్ఈ బి. చంద్రశేఖర్, సర్వే అధికారి బి. దేశాయ్, ఎస్ఎస్ఓ రెహమత్ అలీ, టి సత్యనారాయణ, కే. అమర్నాథ్, డాక్టర్ కె. పద్మ, కె. కమలాధర్, బి. చంద్రమౌళి, బి. రవీందర్ ఎన్. సాయిచరణ్, వీకేపీ పీఓ ఏ. నెహ్రూ, ఏరియా ఇంజినీర్ నరసింహారావు, ఎస్ఓటుజీఎం ఎం.రాముడు, ఏరియా రక్షణ అధికారి సంతోష్ కుమార్, గని మేనేజర్ పీ. రవి కిరణ్, గని రక్షణాధికారి రాంకుమార్, డివైపిఎం శ్యాంప్రసాద్ ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.



## విజేత జట్లకు బహుమతి ప్రధానం

ముస్తాబాద్ డిసెంబర్ 11 (జనం సాక్షి)

ప్రజా పాలన ప్రజా విజయోత్సవం పురస్కరించుకొని ముస్తాబాద్ మండలము నామాపూర్ జడ్పి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి సీఎం కప్ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు తాసిల్దార్ సురేష్, ఎంపీడీవో బిర్లా బీరయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఏళ్ల బాల్రెడ్డి చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు.

## ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

ఇబ్రహీంపట్నం , డిసెంబర్ 11,(జనం సాక్షి)

ప్రతిమ హాస్పిటల్, ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం తిమ్మాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. బుధవారం గ్రామంలోని వేంకటేశ్వర కళ్యాణ మంటపంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నరసింగరావు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతిమ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందిస్తున్న సేవ కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు. నియోజకవర్గంలో మరిన్ని వైద్య సేవ కార్యక్రమాలు చేపట్టాలని ఈ సందర్భంగా కోరారు. శిబిరంలో 456 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అత్యవసరంగా వైద్యం అవసరం ఉన్న 53 మందిని తదుపరి పరీక్షల నిమిత్తం ప్రతిమ ఆసుపత్రికి రిఫర్ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచి నేరెళ్ళ హేమలత దేవేందర్,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్లు బోరిగాం రాజు కోర వైస్ చైర్మన్ వెంకటరెడ్డి కోరుట్ల మార్కెట్ కమిటీ చైర్మన్ అంజిరెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు , నాయకులు మాజీ సర్పంచ్ ,ఎంపీటిసిలు పాల్గొన్నారు.

## స్వంత ఇంటి కలను త్వరలో నేరవేరుస్తాం

**ఐఎన్‌టీయూసీ కేంద్ర ఉపాధ్యాక్షుడు పోగుల ధర్మపురి**



యైటింక్లయిన్ కాలనీ డిసెంబర్ 11 (జనంసాక్షి): సింగరేణి కార్మికులకు స్వం త ఇంటి కలను రాష్ట్ర ప్రభు త్వంతో మాట్లాడి త్వరలో నేరవేరుస్తామని ఐఎన్‌టీ యూసీ కేంద్ర ఉపాధ్యాక్షు డు పోగుల ధర్మపురి అన్నా రు. బుధవారం యూని యన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సింగరేణి అధికారుల ఆగడా లు మితిమీరి పోయాయని, ఆర్జీ-2లో ఓసీపీ-3లో ఒక షావల్‌కు ఆరు డంపర్లు కేటాయించగా అధికారులు మాత్రము 15 డంపర్లు కేటాయించి ట్రిప్పులు చేయడం లేదని కార్మికులను ఇబ్బందులకు గురి చేయడం సరియైంది కాదన్నారు. భారీ వాహనాల మేయింటెనెన్స్‌లో సరియైన పని ముట్లు లేక చాలా వాహనాలు రిపేరులో ఉన్నాయని, వాటిని పట్టించుకోకపోవడం వల్లనే ఉత్పత్తిలో ఆటంకం ఏర్పడుతుందన్నారు. ఓసీపీ-3 దాదాపు 150శాతం ఉత్పత్తి జరుగుతోందని సమిష్టి కృషితో కార్మికులు ఉత్పత్తి సాధించినప్పటికి అనేక రకాలుగా కార్మికులను ఇబ్బందులకు గురి చేయడం మంచి పద్దతి కాదని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటిలలో మొదటి నూతన గనులను యాజ మాన్యానికి తీసుకోవడం జరిగిందన్నారు. ఎల్లో కార్డు, గ్రీన్‌కార్డు, రెడ్ కార్డు వల్ల సింగరేణి కార్మికుల్లో ఆందోళన మొదలైం దని ప్రకృతి విరుద్ద పని స్థల్లాలో పని చేసే కార్మికులు ఈ కార్డులు ఏమిటోనని అర్ధం కావడం లేదన్నారు. వాటిని వెంటనే రద్దు చేసేలా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అతి త్వరలోనే సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, స్వంతింటి కల నేరవేరుస్తామని, పెర్క్‌పై, ఇన్‌కంటాక్స్ రద్దుపై అధినాయకత్వంపై మాట్లాడి రద్దు చేయించడం జరుగుతుందన్నారు. నిజాయితీగా ఐఎన్‌టీయూసీ సంఘం కార్మికుల కోసం పని చేస్తుంటే కొన్ని సంఘాలు కావాలని తప్పుడు ఆరోపణలు చేయడం జరుగుతుందని, ఇది సరియైన పద్దతి కాదన్నారు. ఈ విలేకరుల సమావేశంలో డివిజన్ ఉపాధ్యాక్షుడు కొత్త సత్య నారాయణ రెడ్డి, కేంద్ర కమిటీ సభ్యుడు అక్రమ్, జాయింట్ సెక్రటరీ నాచగోని దశ రథమ్‌గౌడ్, బ్రాంచి కార్యదర్శులు ఆకుల రాజిరెడ్డి, కొంగర రవీందర్, రవీందర్, ఆనంతరాములు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ షాపులో దొంగతనం

**నాలుగున్నర లక్షల నగదు, ఎలక్ట్రిక్ పరికరాల అపహరణ**

ఆర్మూర్, డిసెంబర్ 11 ( జనం సాక్షి):

నిత్యం రద్దీగా ఉండే పట్టణంలోని మహాలక్ష్మి నగర్ కాలనీలోని మెడికల్ షాపులో గుర్తుతెలియని దుండగులు చోరికి పాల్పడ్డారు. బుధవారం ఉదయం వేకువ జామున వరుసగా మూడు వ్యాపార సముదాయాల తాళాలు పగలగొట్టి నాలుగున్నర లక్షల నగదు, ఎలక్ట్రానిక్ పరికరాలు ఎత్తుకెళ్లారు. విషయం తెలుసుకున్న బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయగా సంఘటన స్థలాన్ని ఎస్సై గోవిందు పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



# 150 ఎకరాలలో మేగా లెదర్ ఇండస్ట్రీకి సన్నాహాలు..

- లింగాపూర్ లెదర్ ఇండస్ట్రీ స్థల స్వాధీనానికి జిల్లా కలెక్టర్‌కు లేఖ..
- రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ లేఖకు స్పందించిన లెదర్ఇండస్ట్రీ మేనేజింగ్ డైరెక్టర్..

గోదావరిఖని, జనంసాక్షి :
పెద్దపెల్లి జిల్లాలో నిరుద్యోగ దళిత వర్గాలకు ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా లెదర్ ఇండస్ట్రీ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వ సంస్థ తెలంగాణ స్టేట్ లెదర్ ఇండస్ట్రీ ప్రమోషన్ కార్పొరేషన్ లిమిటెడ్ సుముఖత వ్యక్తం చేసింది, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ, తెలంగాణ స్టేట్ లెదర్ ఇండస్ట్రీ ప్రమోషన్ కార్పొరేషన్ లిమిటెడ్ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కురాసిన లేఖ మేరకు, సంస్థ వైస్ చైర్మన్ , మేనేజింగ్ డైరెక్టర్,శ్రీనివాస్ నాయక్ స్పందించారు గత 20 సంవత్సరాల క్రితం,,రామగుండం మండలం లింగాపూర్ గ్రామంలో(ప్రస్తుతం అంతర్గాం మండలం) లెదర్ ఇండస్ట్రీ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వాలు సన్నాహాలు చేసినప్పటికీ లెదర్ ఇండస్ట్రీ నిర్మాణం అర్ధంతరంగా ఆగిపోయిన విషయాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ లెదర్ ఇండస్ట్రీ మేనేజింగ్ డైరెక్టర్ కి లేఖ రాసి ఈ ప్రాంతంలో నిరుద్యోగ దళిత యువతకు ఉపాధి కల్పించాలని కోరారు ఈమెరకు స్పందించిన సంస్థ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్ నాయక్, లింగాపూర్ గ్రామంలోని సర్వే నెంబర్ 132 లో గల 24, 32 గంటల భూమిని స్వాధీనం చేసుకొని లెదర్ ఇండస్ట్రీ ఏర్పాటుకు సహకరించాలని ఈనెల తొమ్మిదో తేదీన 09,12,2024, న,పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కు లేఖ రాశారు, అంతేకాకుండా పెద్దపెల్లి జిల్లాలో 150 ఎకరాలలో మేగా లెదర్ ఇండస్ట్రీని ఏర్పాటు చేసేందుకు కూడా స్థల సేకరణ కోసం సన్నాహాలు చేస్తున్నట్లు లెదర్ ఇండస్ట్రీ ఎండి జిల్లా కలెక్టర్ రాసిన లేఖలో పేర్కొన్నారు, పెద్దపెల్లి జిల్లాలో 150 ఎకరాల భూమి కావాలంటూ జిల్లా కలెక్టర్ ను కోరారు.

అర్ధంతరంగా నిలిచిపోయిన,అంతర్గాం మండలం లింగాపూర్ గ్రామంలో లెదర్ ఇండస్ట్రీ ఏర్పాటు చేసి దళిత యువతకు ఉపాధి కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ చొరవ తీసుకోవడం పట్ల ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం.., మలుపు సంస్థ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్ కాంపల్లి,సతీష్ మలుపు, పెద్దపల్లి జిల్లా ప్రతినిధులు ములుగు రాజు, పెరిక రవి శ్రా,వణపల్లి వెంకటస్వామి, మచ్చ వనజ, ఎలగందుల శ్రీనివాస్ పుల్లూరి సంతోష్, కృతజ్ఞతలు తెలిపారు. లింగాపూర్ లో మినీ లెదర్ ఇండస్ట్రీ ఏర్పాటు చేసి దళిత యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు, కొంకటి లక్ష్మీనారాయణ, చొరవ తీసుకోవడం పట్ల, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపింది త్వరగా లెదర్ ఇండస్ట్రీ స్థలాన్ని స్వాధీనం చేసుకొని లింగాపూర్ గ్రామంలో మినీ లెదర్ ఇండస్ట్రీ ఏర్పాటుకు రామగుండం శాసనసభ్యులు మక్కన్,సింగ్ రాజ్ ఠాకూర్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాంతంలో లెదర్ ఇండస్ట్రీ ఏర్పాటయితే దళిత యువతకు ఉపాధి అవకాశాలు ఏర్పడతాయన్నారు.



## ఘనంగా అయ్యప్ప పడిపూజ

ఆర్మూర్,డిసెంబర్ 11 ( జనం సాక్షి):
ఆర్మూర్ పట్టణంలోని టీచర్స్ కాలనీలో కాంగ్రెస్ పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు దొండీ రమణ గురు స్వామి స్వగృహంలో అయ్యప్ప పడిపూజ ఘనంగా నిర్వహించారు.గురు స్వామి నగేష్ శర్మ ఆధ్వర్యంలో కర్నే స్వామి కొడుకు రణతేజ్ చే అయ్యప్ప పూజను కొనసాగించారు.రేగుల సత్యనారాయణ స్వామి భజన పాటలు స్వాములను ఆటపాటలతో అలరించాయి. కాలనీవాసులైన గురు స్వాములు గంగ మోహన్, ఖాదీబందర్ కిషన్, పెర్కిట్ మోహన్ గురు స్వామి నర్సారెడ్డి కన్న స్వాములు అధిక సంఖ్యలో పాల్గొని పడిపూజ విజయవంతం చేశారు.

## గణిత ప్రతిభ పరీక్షలో మెరిసిన మండల విద్యార్థులు

పిట్లం,డిసెంబర్11,(జనం సాక్షి) జిల్లా కేంద్రంలో టిఎంఎఫ్ గణిత ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి గణిత ప్రతిభ పరీక్షలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిల్లర్గి గ్రామానికి పూజకు ద్వితీయ స్థానం, పిట్లం మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని స్వరలక్ష్మికి తృతీయ స్థానం సాధించినట్లు గణిత ఉపాధ్యాయుడు బన్సిలాల్ తెలిపారు.అనంతరం విద్యార్థినిలను అభినందించారు.ఈ కార్యక్రమంలో పిట్లం గణిత ఉపాధ్యాయుడు రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలి..

- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి..



గోదావరిఖని, జనంసాక్షి :
విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే శాస్త్రీయ అలోచనలను అలవర్చుకొని,ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించుకొవాలని కరీంనగర్ ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు కూర రఘోత్తంరెడ్డి అన్నారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్.టి.పి.సి రామగుండంలో మూడు రోజుల పాటు జరగనున్న పెద్దపల్లి జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక అండ్ ఇన్‌స్పైర్ అవార్డ్స్ ప్రదర్శనలను ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులు తమ వ్యక్తిగత అభివృద్ధికి వినియోగించుకోవాలని సూచించారు.ఇదే సమయంలో తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి సన్మార్గంలో నడిచేలా, సత్ప్రవర్తనతో మసలు కునేలా చూడాలన్నారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా విద్యాశాఖాధికారి డి.మాధవి మాట్లాడుతూ పిల్లలు ఇలాంటి వైజ్ఞానిక ప్రదర్శనలలో పాల్గొనడం వల్ల నాయకత్వ లక్షణాలు అలవడడంతో పాటు స్నేహితులతో కలిసిమెలిసి ఉండడం నేర్చుకుంటారన్నారు.డి.ఎల్.బి.వి.పిలోని ఏడు ఉప అంశాల్లో 241, డి.ఎల్.ఇ.పి.సిలో 71 ఎగ్జిబిట్స్ పాల్గొంటున్నట్టు డి.ఇ.ఓ ఈ సందర్బంగా తెలిపారు. జిల్లా సైన్స్ అధికారి బి.రవినందన్ రావు వివిధ రాష్ట్ర,జాతీయ, అంతర్జాతీయ వైజ్ఞానిక ప్రదర్శనలలో మన జిల్లా విద్యార్థులు గతంలో రాణించి సాధించిన అవార్డుల వివరాలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ కొలిపాక సుజాత,రామగుండం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్.మోహన్, మండల విద్యాధికారులు టి.విమల,కె.ఏకాంబరం,స్వర్ణలత పలువురు ప్రదానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు,గైడ్ టీచర్స్,బాల శాస్త్రవేత్తలు,విద్యార్థులు ఉపాధ్యాయులు ఇందులో పాల్గొన్నారు.అంతకు ముందు ఎన్.టి.పి.సి పాఠశాల విద్యార్థినిలు చేసిన స్వాగత నృత్యం అందరినీ ఆకట్టుకున్నది.మ్యాజిక్ రాజా యాంకరింగ్ అలరించింది.

## త్వరలో నాలుగు రోజులు టీజీబీ బ్యాంకు సేవలు బంధు..

- బ్యాంకు మేనేజర్ పృథ్వితేజా..



రామగుండం, జనంసాక్షి :
రాష్ట్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు సేవలు ఈనెల 28 నుండి నాలుగు రోజుల పాటు బందు ఉంటాయని.అంతర్గాం మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు మ్యానేజర్ పృధ్వి తేజా బుధవారం ప్రకటనలో తెలిపారు. భారత ప్రభుత్వ ఆర్థిక సేవల విభాగం ఉత్తర్వులు జారీ చేసిందని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు ఏపీజీవిబీ యొక్క. తెలంగాణ లోని శాఖలు. హైదరాబాద్ ప్రధాన కార్యాలయంగా ఉన్న శాఖలు. తెలంగాణ గ్రామీణ బ్యాంకులో విలీనం అవుతున్న నేపథ్యంలో శాఖలు. వ్యవస్థల సులభ విలీనం కొరకు శాఖ కార్యకలాపాలు. ఆన్ లైన్ బ్యాంకింగ్ సేవలు.యుపీఐ. ఏటీఎం.మొబైల్ బ్యాంకింగ్. ఇంటర్నెట్ బ్యాంకింగ్ లతో పాటు సేవా కేంద్రాలు రాష్ట్ర వ్యాప్తంగా మూసి ఉంటాయని. ఇందుకు అంతర్గాం మండల పరిధిలోని కాతదారులు గ్రహించి సహకరించి. ఆర్థిక లావాదేవీలు ముందుగానే పూర్తి చేసుకోవాలని కోరారు.

## పరీక్షలు భయంతో కాకుండా ఉత్సాహంగా చదవాలి..



గోదావరిఖని, జనంసాక్షి :
బసంత్‌నగర్ జిల్లా పరిషత్ హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు గోల్ సెట్టింగ్ టైం మేనేజ్మెంట్ పై శిక్షణ ఇస్తున్నారు.పరీక్షలు అంటే భయంతో కాకుండా ఉత్సాహంగా చదవాలని ఇంపాక్ట్ ట్రైనర్ రమేష్ అబ్బా అన్నారు.అంతర్గత శక్తి సామర్థ్యాల గురించి ట్రైనర్ మ్యాజిక్ రాజా వివరించారు. క్రమశిక్షణతో చదివితే తప్పక టార్గెట్ రీచ్ అవుతారని,గురువులు చెప్పినవి శ్రద్ధగా విని పదవ తరగతి అనేది భవిష్యత్తులో నిర్మాణానికి పునాది అని డాక్టర్ దేవి లక్ష్మీనరసయ్య అన్నారు.ఈ కార్యక్రమంలో కె. స్వామి. హెచ్ఎం గాయత్రీదేవి. ఉపాధ్యాయుడు జితేందర్,విద్యార్థులు పాల్గొన్నారు.

## టాలెంట్ పరీక్షలో రాష్ట్ర స్థాయికి అనూదీప్..

రామగుండం, జనంసాక్షి :
అంతర్గాం మండలం లింగాపూర్ ఆదర్శ పాఠశాల విద్యార్థి జి.అనూదీప్ మ్యాథ్స్ టాలెంట్ పరీక్షలో రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు.విద్యార్థిని పరీక్షకు సిద్దం చేసిన గణిత ఉపాధ్యాయులు ఎస్.వెంకటస్వామి, ఎం.స్వరూప, ప్రథమ స్థానంలో నిలిచిన అనూదీప్‌ను కళాశాల ప్రిన్సిపాల్ పి.సదానందం, ఉపాధ్యాయ బృందం అభినందించారు.



# సదరం క్యాంపులో సమయపాలన పాటించని ఈఎన్టీ వైద్యుడు





కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 11 (జనంసాక్షి) ప్రభుత్వం అందించే ఆసరా పథకానికి సదరం క్యాంపులో ధృవ పత్రం ఉండాలి. దీనికి సంబంధించిన సదరం క్యాంపు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సదరం క్యాంపులు ఏర్పాటు చేస్తారు. అందులో భాగంగానే పలు సంక్షేమ పథకాల అర్హత పొందడానికై అర్హతలు కలిగి ఉన్న వారు సదరం క్యాంపుకు వెళ్ళి సంబంధిత వైద్యులతో ధృవీకరణ పత్రం పొందుతారు. దీనికై బుధవారం సదరం క్యాంపులో కొందరు వయోవృద్ధులు పిల్లలు ఈఎన్టీ వైద్యుడు డాక్టర్ సంతోష్ కోసం దాదాపు రెండున్నర గంటల పాటు నిరీక్షిస్తూ కూర్చుని అసహనానికి గురయ్యారు. వాస్తవానికి సదరం క్యాంపు ధృవీకరణ పత్రం కోసం ఆన్లైన్లో స్లాట్ బుకింగ్ లో ఉదయం 9 గంటలకే సమయం ఇచ్చారు. దానికనుగుణంగా సంబంధించిన రోగులు ఉదయం 9 కంటే అరగంట ముందు నుంచే ఈఎన్టీ వైద్యుడి కోసం వేచి చూస్తున్నారు. కానీ ఉదయం 10 గంటల 45 నిమిషాలు కావస్తున్నా సదరు ఆ వైద్యుడు రాకపోవడం గమనార్హం. ఈ విషయమై సుపరిండెంట్ ను వివరణ కోరగా వెంటనే ఆమె తన ఛాంబర్లో ఆ వైద్యుడిని పిలిపించి అడుగగా నాకు ఈ వృత్తి కంటే నా వ్యక్తిగత పనులే ముఖ్యమని ఎమ్మెల్యే కు కానీ విలేకరులకు సమాధానం ఇచ్చేది లేదని ఏం చేసుకుంటారో చేసుకోండని చివరికి సుపరిండెంట్ తోనే సస్పెండ్ చేస్తారా చేస్కోండి అని చిటికె వేసుకుంటూ వెళ్లిపోయాడని జుక్కల్ మండల్ కేంద్రానికి చెందిన ముజీబ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సీన్ ను చూస్తుంటే సినిమా సీన్ లాగానే కనబడుతోందని వాపోయాడు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తక్షణమే ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరించిన బాధ్యతారహితమైన దురుసు స్వభావం కలిగినటువంటి సదరు ఈఎన్టీ వైద్యుడు సంతోష్ పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## టిపిటిఎఫ్ అధ్యక్ష కార్యదర్శుల ఎన్నికలను రద్దు చేయాలి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 11 (జనం సాక్షి) నిబంధనలకు విరుద్ధంగా జరిగిన టి పి టి ఎఫ్ అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నికలను తక్షణం రద్దు చేయాలని టి పి టి ఎఫ్ సీనియర్ నాయకులు బుధవారం ఒక ప్రకటనలో కోరారు. బుధవారం కామారెడ్డిలోని వశిష్ఠ డిగ్రీ కళాశాలలో టిపిటిఎఫ్ కామారెడ్డి జిల్లా కార్యవర్గం పేరుతో ఒక సమావేశం రాష్ట్ర అధ్యక్షుల సమక్షంలో జరిగినట్లు వాట్సాప్ సందేశాలు, పత్రికా ప్రకటనల జరిగినట్లు తెలుస్తోంది. ఈ సమావేశం నిర్వహణ నిబంధనలకు విరుద్ధంగా జరిగిందని, ఈ సమావేశంలో జిల్లా కమిటీ ఎన్నికలు జరిపి అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులను ఎన్నుకున్నారని, ఈ ఎన్నికలను గుర్తించడం లేదని జిల్లా ఉపాధ్యక్షులు కె. నళినీ దేవి, కర్రేలా శ్రీనివాస్, జిల్లా కార్యదర్శులు. సిహెచ్.నరేంద్ర ప్రసాద్, వి.రూప్ సింగ్, మాజీ జిల్లా అధ్యక్షులు వై.సత్యనారాయణ, జిల్లా కౌన్సిలర్లు జి.నాగరాజు, ఎమ్.పవన్ కుమార్, జి.సంతోషి, కె.శ్రీనివాస్ రావు, పి.మచ్చుందర్, జి.ప్రమోద్ కుమార్, కె.శ్రీకాంత్, ఎస్.నర్సింలు, ఎ.భూమన్న సీనియర్ కార్యకర్తలు బి.సాయిలు, పి.నర్సింహ రావు, కె.దత్తాత్రి, కె. నాగ శ్రీ, డి.శారద, అనుపమ, ఎమ్.హన్మాండ్లు, ఎమ్.విఠల్ రావు, సిహెచ్. విజయ్ కుమార్, ఎస్.సుభాష్, జి.స్వర్ణలత, బి.బీనా, పి.భవాని తెలిపారు. ఇలాంటి సమావేశాల ద్వారా జిల్లాలో ఫెడరేషన్ నిర్మాణము బలహీన పడుతుందని భావిస్తున్నాము. రాష్ట్ర అధ్యక్షుల సమక్షంలో ఈ సమావేశం జరగడం శోచనీయం. అంతే కాకుండా విస్తృతమైన ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాణానికి ఆటంకం కలుగుతుందని, ఉపాధ్యక్షులు కె. నళినీ దేవి, కర్రేలా శ్రీనివాస్, జిల్లా కార్యదర్శులు. సిహెచ్.నరేంద్ర, ప్రసాద్, వి.రూప్ సింగ్, మాజీ జిల్లా అధ్యక్షులు వై.సత్యనారాయణ తెలిపారు.



# పది సంవత్సరాలు ఉన్న యూనియన్లు కార్మికులను నట్టేట ముంచారు

### -ఐఎన్టీయూసీ సీనియర్ ఉపాధ్యాక్షుడు ధర్మపురి

యైటింక్లయిన్ కాలనీ డిసెంబర్ 11 (జనంసాక్షి) : సింగరేణిలో గతంలో గుర్తింపు సంఘాలుగా ఉన్న హయంలో కార్మికులను నట్టేట ముంచారని ఐఎన్టీయూసీ సీనియర్ ఉపాధ్యాక్షుడు పోగుల ధర్మపురి అన్నారు. బుధవారం ఆర్జీ-2 ఏరియా వర్క్షాప్లో ద్వార సమావేశం నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. గతంలో 10 సంవత్సరాలు ఉన్న యూనియన్లు కార్మికులను నట్టేట ముంచారని ఆరోపించారు ఇప్పుడు గుర్తింపు సంఘం గా గెలిచిన యూనియన్ ఏఐటీయూసీ ఈ పది నెలల కాలంలో ఒక్క అగ్రిమెంట్ చేసారని ఆయన ప్రశ్నించారు. పైరవీలకే అంకితమై వాళు యూనియన్ నడుపుతున్నారని ఆరోపించారు. ఐఎన్టిసి యూనియన్ సెక్రటరీ జనరల్ జన ప్రసాద్ ఎప్పటికప్పుడు కార్మిక సమస్యలు తెలుసుకొని అనేక వినతి పత్రాలు మేనేజ్మెంట్కు ఇవ్వడం జరిగిందని, అందులో కొన్ని ఇప్పటికే కార్మికులకు నెరవేర్చమన్నారు. ఐఎన్టియుసి యూనియన్ ఎప్పుడు కార్మికుల పక్షాన్నే ఉండి గెలిచినా, ఓడిన నిలబడుతుందన్నారు. ఆనంతరం ఏరియా వర్క్ షాప్ అర్జీ టు ఫిట్ కమిటీని ఏరియా ఉపాధ్యక్షులు కొత్త సత్యనారాయణ రెడ్డి ప్రకటించారు ఫిట్ సెక్రటరీగా వంగ సురేష్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీగా నరసింహారెడ్డి, శ్యామ్ గౌడ్, 25 మందితో మొత్తం కమిటీ ప్రకటించడం జరిగిందన్నారు. ఫిట్ సెక్రెటరీ వంగ సురేష్ అధ్యక్షతన ఈ ద్వారా సమావేశంలో ప్రధాన కార్యదర్శి అక్రం, జాయింట్ జనరల్ సెక్రెటరీ నాచగోని దశరథం గౌడ్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఐరెడ్డి సంపత్ రెడ్డి కొంగ రవీందర్ బర్ల రవీందర్, బాలయ్య అనుమ రాయమలు, సైదులు, అనిల్, రవీందర్, ప్రవీణ్, రాకేష్, మొగిలి, తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణలక్ష్మీ.. షాదీముభారక్ చెక్కులు పంపిణీ..

### ఎమ్మెల్యే రాజ్‌ఠాగూర్ సతీమణి మనాలిఠాగూర్ ..

గోదావరిఖని, జనంసాక్షి :

పాలకుర్తి మండలం ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం వివిధ గ్రామాలకు చెందిన 34 మందికి కళ్యాణలక్ష్మి..షాదిముభారఖ్ లబ్ధిదారులకు రూ.34 లక్షల 3944 విలువ గల చెక్కులను స్థానిక నాయకులు, అధికారులతో కలిసి రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు రాజ్‌ఠాకూర్ సతీమణి మనాలిఠాగూర్ బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్బంగా మనాలిఠాగూర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాలకుర్తి మండలంలో 2వసారి కల్యాణ లక్ష్మి..షాది ముబారక్ చెక్కులను పంపిణి చేయడం జరుగుతుందని, అలాగే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే 6 గ్యారంటీలను దశల వారిగా అందిస్తున్నారన్నారు. బిఆర్ఎస్ నాయకులు రైతు రుణమాఫీ జరగలేదని, రైతుబంధు ఇవ్వలేదని కేటీఆర్ పిలుపు ఇవ్వడంతో ఆయన తాబేదారులు అక్కడక్కడ ధర్నాలు చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన పది నెలల కాలంలోనే 70శాతం పైగా రైతులకు రుణమాఫీ చేశామని తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు పాలకుర్తి మండల తహసీల్దార్, ఎంపిడిఓ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీబీజీకేఎస్ డ్రిల్, షావల్ సెక్షన్ నూతన ఫిట్ కమిటీ ఎంపిక



యైటింక్లయిన్ కాలనీ డిసెంబర్ 11 (జనంసాక్షి) :
సింగరేణి ఆర్జీ-2 ఏరియా ఓసీపీ-3 ప్రాజెక్టులోని డ్రిల్ అండ్ షావల్ సెక్షన్ నూతన ఫిట్ కమిటీ ఎన్నుకోవడం జరిగిందని డివిజన్ ఉపాధ్యాక్షుడు అయిలీ శ్రీనివాస్ తెలిపారు. బుధవారం షావల్ అండ్ డ్రిల్ సెక్షన్ లో నూతనంగా ఎన్నుకోబడిన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం పిట్ కమిటీని హెచ్ఓడీ జనార్దన్‌కి పరిచయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా నాయకులు మీ దృష్టికి కార్మిక సమస్యలు ఎప్పటికప్పుడు మీ దృష్టికి తీసుకు వస్తుందని టీబీజీకేఎస్ యూనియన్ మీకు ఉత్పత్తి ఉత్పాదకతలో దోహధడుతుం దని తెలిపారు. నూతనంగా నియామకమైన కమిటీ సలహాదారుగా కొప్పుల శ్రీనాథ్, ఫిట్ కార్యదర్శిగా దాసరి శ్రీనివాస్, అసిస్టెంట్ కార్యదర్శులుగా గెల్లు సదయ్య ప్రవీణ్ రావు, సెక్షన్ ఇంచార్జిలుగా లింగారెడ్డి రాజమౌళి, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా తోట కొమురయ్య వెన్నం సురేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శిలుగా కందుల కుమార్, మంత్రి రవీందర్, కొత్తపెల్లి రాజేశం, బి. అశోక్, బి. రాములు, ప్రభాకర్ రెడ్డి బాలరాజులను ఎన్నుకున్నారు కార్మిక వర్గ హక్కుల కోసం రాజీలేని పోరాటం చేస్తూ వారి సంక్షేమం కోసం యూనియన్ బలోపేతం కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బొడ్డు రవీందర్, రత్నాకర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# 30 ఏజెండా అంశాలతో కౌన్సిల్ ఆమోదం

### - మున్సిపల్ చైర్మన్ లావణ్య శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం..

ఆర్మూర్, డిసెంబర్ 11 ( జనం సాక్షి): ఆర్మూర్ బల్దియా కార్యాలయంలో వన్నెల్ దేవి లావణ్య శ్రీనివాస్ అధ్యక్షతన, మున్సిపల్ కమిషనర్ రాజు ఆధ్వర్యంలో సాధారణ సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. 21 ప్రధాన అజెండా అంశాలతో పాటు, మిగిలిన ఎజెండా అంశాలపై కౌన్సిలర్ సభ్యులతో చర్చించి ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా




వారు మాట్లాడుతూ 36 వార్డుల వారిగా అభివృద్ధిలో ముందడుగు వేస్తామని చెప్పారు. 30 ఏజెండా అంశాలతో కౌన్సిల్ సభ్యుల సలహాలు సూచనలతో ఆమోదం పొందిందన్నారు. మున్సిపాలిటీలో నిధుల కొరత, ఏఈ,డిఈ అధికారులు లేరని కౌన్సిల్ సభ్యులు పాలకవర్గం, మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకురాగా పై విషయానుసారన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. కుక్కలు కోతల బెడదపై త్వరితగతిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మున్ను, కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇరుముడి కార్యక్రమం

### శివనామస్మరణతో మార్మోగిన రామలింగేశ్వర స్వామి

పిట్లం,డిసెంబర్11,(జనం సాక్షి)



మండల పరిధిలోని చిన్న కొడప్గల్ శ్రీరామ లింగేశ్వర స్వామి ఆలయంలో బుధవారం ఇరుముడి కార్యక్రమం నిర్వహించామని గురుస్వామి రాజు తెలిపారు. 41రోజుల పాటు కఠోర దీక్షతో శివయ్య మాలధారణ వేసి,బుధవారం ఇరుముడితో శ్రీశైల క్షేత్రం వెళ్లి మల్లీఖార్జున భ్రమరాంబికా స్వామికి ఇరుముడి సమర్పిస్తామని తెలిపారు. అలాగే ఉదయం గణపతి హెూమం నిర్వహించి,మధ్యాహ్నం మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. మధ్యాహ్నం మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించి,సాయంత్రం ఇరుముడితో బయలుదేరి వెళ్లినట్లు మాలధారణ స్వాములు తెలిపారు.



# సిపిఐ సభ్యత్వ నమోదు గుంటి వేణు

ముస్తాబాద్ డిసెంబర్ 11 (జనం సాక్షి)
ముస్తాబాద్ మండల కమిటీ సమావేశం సిపిఐ మండల కార్యదర్శి మిద్దె నరసన్న అధ్యక్షతన జరిగినది ఈ సమావేశానికి సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు హాజరై మాట్లాడుతూ డిసెంబర్ 26 నాటికి కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తి ఈ 100 సంవత్సరాల కాలంలో అనేకమంది కమ్యూనిస్టు యోధులు అమరత్వం పొందారు బ్రిటిష్ వలసవాదుల నుంచి భారతదేశాన్ని విముక్తి చేయడానికి కమ్యూనిస్టులు ఎంతో త్యాగం చేశారు డబ్ల్యూటీవో అమెరికా దోపిడి విధానాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ పోరాటం చేసింది 1952లో మొదటిసారి ఎన్నికలు జరిగినప్పుడు పార్లమెంటులో 50 మంది పార్లమెంటు సభ్యులను గెలిపించిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీ ఉంది ప్రపంచం గర్వించేలా తెలంగాణ రాష్ట్రంలో 48 నుంచి 51 వరకు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం కమ్యూనిస్టులు మూలంగానే జరిగింది దీని మూలంగా మూడు లక్షల ఎకరాల భూమి పేదల వశమైనది 3000 గ్రామాలు నైజాం సర్కార్ నుంచి విముక్తి అయ్యాయి 4500 మంది కమ్యూనిస్టు యోధులు రక్తతర్పణం చేయాల్సి వచ్చింది దున్నేవానికి భూమి కావాలని పోరాటం చేసి దోపిడి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా బానిసత్వం ఎట్టి చాకిరి వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ పోరాడింది ముఖ్యంగా తెలంగాణ ఏర్పాటులో కమ్యూనిస్టు పార్టీ పాత్ర మరువలేనిది దీన్ని దృష్టిలో పెట్టుకొని డిసెంబర్ 26 నుంచి ఒక సంవత్సర కాలం పాటు సభలు సమావేశాలు అమరుల స్మరించుకోవడం జరపాలని నిర్ణయించుకోవడం జరిగింది. ముఖ్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇంటి స్థలముంటే ఇండ్లు కట్టుకోవడానికి ఎస్సీ ఎస్టీలకు 6 లక్షల రూపాయలు బీసీలకు 500000 ఇస్తానని హామీని ఈ ప్రభుత్వం నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉంది రేపు రాబోవు స్థానిక సంస్థలు ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీ జెడ్పిటిసి ఎంపిటిసి సర్పంచ్లకు పోటీ చేస్తుంది వామపక్ష ప్రజాతంత్ర భావన కలిగిన వ్యక్తులకు మద్దతును ప్రకటన చేస్తుంది ఈ సమావేశంలో భూదన్న నరసయ్య రాజేందర్ శంకర్ బాలరాజు ఆనందు రాములు అనీలు గంగధర్ బాల నర్సు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రికెట్‌లో సెయింట్ జార్జ్ (సీబీఎస్ఈ) విద్యార్థులు..

కరీంనగర్ ప్రతినిధి, డిసెంబర్ 11 (జనంసాక్షి)
కరీంనగర్ లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల (సీబీఎస్ఈ) నుండి ఏడుగురు విద్యార్థులు డిసెంబర్ 7 నుండి 9వ తేదీ వరకు గోవాలో యూత్ అండ్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ అసోసియేషన్ వారు నిర్వహించినటువంటి ఓపెన్ నేషనల్ ఛాంపియన్షిప్ లో పాల్గొని మొదటి బహుమతి కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు బహు చక్కగా ఆడి ఫైనల్ ఛాంపియన్ షిప్ గెలవడం పైన హర్షం వ్యక్తం చేస్తున్నట్లు, వీళ్ళకి ట్రైనింగ్ ఇచ్చినటువంటి సాయినాథ్ ను అభినందించారు.




# బొమ్మ వెంకన్నచేసిన సేవలు మరువరానివి

### తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరిశంకర్

కరీంనగర్ ప్రతినిధి, డిసెంబర్ 11 (జనంసాక్షి)
మున్నూరు కాపు ముద్దుబిడ్డ, మాజీ శాసనసభ సభ్యులు స్వర్గీయ బొమ్మ వెంకటేశ్వర్ జయంతి సందర్భంగా బొమ్మకల్ లోని మున్నూరు కాపు వసతి గృహంలో స్వర్గీయ బొమ్మ వెంకటేశ్వర్ విగ్రహానికి తెలంగాణ మున్నూరు కాపు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరిశంకర్ పూల మాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చల్ల హరి శంకర్ మాట్లాడుతూ
తెలంగాణ రాష్ట్రంలో మున్నూరుకాపులను ఒక తాటిపైకి తీసుకువచ్చిన ఘనత బొమ్మ వెంకన్న కు దక్కుతుందని, మున్నూరు కాపులు అందరూ రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందేందుకు బొమ్మ వెంకన్న సేవలు మరువరావని అన్నారు. వారి ఆశయాలను కొనసాగించాలని తెలిపారు. మున్నూరు కాపుల పేదల పెన్నిధి బొమ్మ వెంకన్న అని ప్రజా ప్రతినిధిగా ఎన్నో సంవత్సరాలు రాజకీయ జీవితంలో ప్రజల మన్నలు పొందారని ప్రజా శ్రేయస్సు కొరకు పాటుపడిన మహా నాయకుడు బొమ్మ వెంకన్నని అని కొనియాడారు.
ఈ కార్యక్రమంలో విద్యార్థి వసతి గృహం ట్రస్టు చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు బొమ్మ రాధాకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు కర్ర రాజశేఖర్, కాపువాడ సంఘం అధ్యక్షులు బొమ్మ రాతి రామచంద్రం, మంకమ్మ తోట అధ్యక్షులు ముప్పిడి సునీల్, జిల్లా మున్నూరు కాపు సంఘం సమన్వయకర్త సత్తినేని శ్రీనివాస్, మున్నూరు కాపు సంఘం నాయకులు కర్ర సూర్య శేఖర్, కళ్యాడపు ఆగయ్య, విద్యార్థి వసతి గృహం ఇంచార్జ్ ముప్పిడి బాల కృష్ణ, దీపక్, ప్రశాంత్, కోల సంపత్ రెడ్డి, బొల్లం లింగమూర్తి, పసుల మహిపాల్, కుల బాంధవులు పాల్గొన్నారు.





# సిఎం కప్ క్రీడలు ప్రారంభం

పిట్లం,డిసెంబర్11,(జనం సాక్షి)
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సిఎం కప్ క్రీడలు బుధవారం మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల తహసిల్దార్ వేణుగోపాల్,మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి ప్రారంభించారు.పోటీల్లో పాల్గొనే అభ్యర్థులు ముందుగానే ఆన్లైన్లో పేర్లు నమోదు చేసుకున్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో యువతలో ప్రతిభను వెలికి తీసి రాష్ట్ర,జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులను తీర్చిదిద్దాలనే ఉద్దేశ్యంతో ఈ పోటీలను ప్రభుత్వం నిర్వహిస్తుంది అని అన్నారు.అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి కమలాకర్,మండల విద్యాధికారి దేవిసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## మానవాళికి ఆధారం భగవద్గీత

కమ్మర్పల్లి11డిసెంబరు(జనంసాక్షి)
మానవాళికి ఆధారం భగవద్గీత సుమారు 5126 సంవత్సరాల ముందు మార్గశిర శుక్ల ఏకాదశి నాడు శ్రీకృష్ణుడు కురుక్షేత్ర యుద్ధం ఆరంభంలో అర్జునునికి బోధించిన జీవన తత్వమే భగవద్గీత సకల మానవాళి భగవద్గీతను అనుసరించాలని పెద్దాపూర్ ప్రభుజీ రాజేందర్ కాశన్న కోరారు.మండలంలోని ఉప్లూర్ గ్రామంలో బుధవారం రోజున గీతా జయంతి సందర్భంగా భగవద్గీతను పలువురికి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు యువకులు, వృద్ధులు ప్రతి ఒక్కరూ భగవద్గీతను చదవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమ్మర్పల్లి సొసైటీ చైర్మన్ రేగుంట దేవేందర్,మాజీ సర్పంచ్ బద్దం చిన్నారెడ్డి,మాజీ ఎంపీటీసీ పీపీర్ర అనిల్ వీడిసి అధ్యక్షులు సోమ దశరథ్,ఏనేడ్ల బాజిరెడ్డి, బద్దం భాస్కర్,సాంబారు అశోక్,బెజుగాం వెంకటేష్ గుప్తా,మూల భూమన్న,నల్ల మోహన్ తదితరులు పాల్గొన్నారు.





## గంజాయి కేసు నమోదు ఇద్దరిపై

గాంధారి డిసెంబర్ 11 (జనం సాక్షి)
సమాచారం మేరకు మంగళవారం రోజు సాయంత్రం సమయంలో గాంధారి ఎస్సై పోలీస్ సిబ్బందితో కామారెడ్డి జిల్లా గాంధారి మండలం నేరల్ తాండ గ్రామంలో గంజాయి సరఫరా జరుగుతుందని నెమ్మదిగా సమాచారం మేరకు మంగళవారం రోజు సాయంత్రం సమయంలో గాంధారి ఎస్సై పోలీస్ సిబ్బందితో కలిసి నేరాలుతాండ గ్రామ శివారులో గల భామన్ సజ్జు అనే వ్యక్తి ఇంటి దగ్గరికి రక్కీ చేయగా ఇంటి వద్ద గ్రామానికి చెందిన వ్యక్తి వచ్చే డబ్బులు ఇచ్చి రెండు చిన్న నల్లని కవర్లో గంజాయిని తీసుకొని ఉండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని వారిని పూర్తి సమాచారం వారి దగ్గర గల 105 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. తన ఇంటి వద్ద గల కాలి ప్రదేశం నందు గంజాయి మొక్కలు పెంచి దాని చుట్టూ ఎవరికి అనుమానం కాకుండా కట్టలతో కప్పి పెట్టి ఎండిన తర్వాత అట్టి గంజాయిని చిన్న చిన్న ప్యాకెట్లుగా చేసి గంజాయి %వస్తుఖఅ% వినియోగదారులకు ఎక్కువ ధరలకు అమ్ముతున్నారని సమాచారం ద్వారా పట్టుకొని వారిద్దరిపై కేసు నమోదు చేయబడిందని, ఎస్సై ఆంజనేయులు తెలిపారు.

## గాంధారి పోలీస్ స్టేషన్ లో 4 సెల్ ఫోన్ లు అందజేత

గాంధారి మండలం 11 (జనం సాక్షి)
సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా గాంధారి పోలీసులు వెతికిపెట్టి గాంధారి మండలంలోని వివిధ గ్రామాల్లో పోగొట్టుకున్న పోలీసు సిబ్బంది వెతికిపెట్టి మంగళవారం రోజున సెల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితులను పిలిచి వారికి అందజేయటం జరిగింది. సెల్ ఫోన్ బాధితులు ఎస్ ఐ, పోలీస్ సిబ్బంది, ఫోన్లు దొరికినందుకు సంతోషం వ్యక్తం చేశారు. వివిధ గ్రామ ప్రజలు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



# కోడెల అక్రమ తరలింపుపై స్థానిక ఎమ్మెల్యే స్పందించాలి..

## మంత్రి కొండ సురేఖను బర్తరఫ్ చేయాలి

## బిఆర్ఎస్ కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 11 (జనంసాక్షి):**
దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి భక్తులు సమర్పించిన నిజ కోడేలు జంతు కళేబరాలకు తరలు తున్నాయని, కోడెల అక్రమ తరలింపుపై స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పందించాలని,మంత్రి కొండ సురేఖను బర్తరఫ్ చేయాలని బిఆర్ఎస్ కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్ అన్నారు.బుధవారము వేములవాడలోని ఐజేయు ప్రెస్‌క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వామివారి దర్శనానికి భక్తులునిజ కోడెలను సమర్పిస్తుంటారు. అట్టి కోడేలను గోశాలలో సంరక్షిస్తుంటారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పిదప కలెక్టర్,స్థానిక ఎమ్మెల్యే కలిసి రాజన్న కోడెలను రైతులకు ఉచితంగా పంపిణీ చేయడం చూసి సంతోషించమని, కానీ దాని వెనుక కళేబరాలకు వెళ్తున్నాయనే సమాచారం తెలిసి ఆవేదనలో ఉన్నమన్నారు. ఇటీవల కాలంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కోడెల అక్రమ రవాణాపై నిరసన కార్యక్రమం చేపట్టమన్నారు. కోడెల అక్రమ రవాణాపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని,డిమాండు చేశారు. హిందువుల మనోభావాలు కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై లేదా అని ప్రశ్నించారు. మంత్రి కొండ సురేఖ సిఫారసు చేసిన వ్యక్తికి ఆలయ అధికారులు 60 కోడెలను ఇచ్చింది నిజం కాదా అన్నారు.నిరసనలు,ఫిర్యాదుల క్రమంలో మంత్రి కొండ సురేఖ అనుచరునిపై కేసు నమోదు అయింది నిజం కాదా అన్నారు.స్వామి వారికి ఇష్టమైన కోడెలను జంతు కళేబారాలకు తరలించడమెంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజన్న ఆలయ ఈవో వినోద్ రెడ్డిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.కోడెల అక్రమ రవాణాపై సమగ్ర విచారణ జరిపి,బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట కౌన్సిలర్లు గోలి మహేష్, జోగం శంకర్,బిఆర్ఎస్ నాయకులు వెంగళ శ్రీకాంత్ గౌడ్, కందుల క్రాంతి కుమార్, చేపూరి రవీందర్ పాల్గొన్నారు.



## జర్నలిస్టులపై దాడిని ఖండించిన వేములవాడ ప్రెస్ క్లబ్ (ఐజేయు)..

### నటుడు మోహన్ బాబు పై చర్యలు తీసుకోవాలని డిమాండ్..

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 11 (జనంసాక్షి).
మంగళవారం హైదరాబాదులో జర్నలిస్టులపై దాడి చేసిన నటుడు మోహన్ బాబుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం వేములవాడ ప్రెస్ క్లబ్ నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి తహసిల్దార్ మహేష్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ సినీ నటుడు మోహన్ బాబు కుటుంబాల తగాదాల వల్ల మీడియా కవరేజ్‌కు వెళ్ళిన పాత్రికేయులపై దాడులు చేయడం సిగ్గుచేటన్నారు. మోహన్ బాబును వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్టపాక లక్ష్మణ్, ఉపాధ్యక్షులు తాళ్లపల్లి ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి నూగురి మహేష్, సంయుక్త కార్యదర్శి దూలం సంపత్,ప్రెస్ క్లబ్ సభ్యులు హింగే శ్రీనివాస్,ఎన్ టి బాబు యాదవ్ ,మ్యాన శ్రీనివాస్, ఎడ్ల చంద్రశేఖర్, పంపరి శంకర్, పారువెల్లి శ్రీనివాస్, కలీం పాష, సాయిబాబా,తూప్ కారీ శ్రీనివాస్,పరశు రాములు,బావండ్ల బాబు, ఏం ఏ మన్నాన్, జోగ్రిగల రవీందర్ జిల్లా దాడుల నివారణ కమిటీ కన్వీనర్ కొక్కుల శ్రీనివాస్‌తో పాటు ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబానికి, ఆర్థిక సాయం..

గంభీరావుపేట డిసెంబర్ 11 (జనం సాక్షి):
గంభీరావుపేట మండలంలోని కొత్తపల్లి, లోని నిరుపేద కుటుంబానికి గ్రామస్తులు అండగా నిలిచారు. గ్రామానికి చెందిన షేక్ ముస్తాక్ బాబా, గత రెండు రోజుల క్రితం ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. షేక్ ముస్తాక్ బాబా కుటుంబం నిరు పేద కుటుంబం కావడంతో, ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నట్లు తెలుసుకున్న ముస్లిం కమ్యూనిటీ సభ్యులు, నిర్ణయించుకుని,50,900 వేలను బుధవారం షేక్ ముస్తాక్ బాబా కుటుంబానికి మైనారిటీ అధ్యక్షుడు మొహమ్మద్ అదిల్ మరియు గ్రామస్తుల చేతుల మీదుగా అందజేశారు.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో అర్హులైన వారిని గుర్తించాలి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 11 (జనం సాక్షి)
ప్రజాపాలన కార్యక్రమములో భాగంగా ఇందిరమ్మ ఇళ్లు కొరకు దరఖాస్తు చేసుకున్న వారు, మీ ఇంటివద్దకు ఇందిరమ్మ ఇళ్లు సర్వే చేయుటకు గాను సర్వేయర్ మీ ఇంటివద్దకు వచ్చినపుడు ఈ క్రింద తెలిపిన వాటిని తప్పక తమ దగ్గర ఉంచుకొని సర్వే కు సహకరించవలసినదిగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ బుధవారం ఒక ప్రకటనలో కోరడం జరిగింది. రేషన్ కార్డు,ఆధార్ కార్డు,కరెంటు బిల్లు, ఇంటిపన్ను రసీదు,పట్టా పాస్ బుక్కు,భూమి యాజమాన్య పత్రం,ఇళ్ళు ఇంటి యజమానురాలి పేరు మీద మంజూరు చేయబడుతుంది, వారి ఫోటో తీసుకోబడుతుంది. కావున ఇంటి యజమానురాలు తప్పక వీటిని ఉంచుకోవాలి.ఇళ్ళు నిర్మాణం 400 స్క్వేర్ ఫీట్ కి తక్కువ కాకుండా నిర్మించాలని, దీనికి గాను ప్రభుత్వం 5 లక్షల రూపాయలు లబ్ధిదారురాలి బ్యాంకు ఖాతాలో విడతల వారీగా జమచేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలియజేసారు.




## ముస్తాబాద్ అయ్యప్ప ఆలయంలో భగవద్గీత

**ముస్తాబాద్ డిసెంబర్ 11( జనంసాక్షి)**
జయంతి ఉత్సవాలు ముస్తాబాద్ అయ్యప్ప ఆలయంలో రాజు గురు స్వామి ఆధ్వర్యంలో భగవద్గీత పుస్తకాలకు పూజలు చేసి శ్లోకాలు పఠించి గీతా పుస్తకాలు పంపిణీ చేసి గీతా జయంతి ఉత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాజు గురు స్వామి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భగవద్గీత చదవాలనీ ముఖ్యంగా యువత తమ లక్ష్య సాధనకు గీతా ఎంత ో ఉపయోగపడుతుందని, అలాగే ప్రతి ఇంటి నుండి తమ పిల్లలను దేశ, ధర్మ రక్షణకు అంటే ఆర్ఎస్ఎస్ లో, ఆర్మీలో చెర్పించాని చెప్పారు. అయ్యప్ప కమిటి కార్యదర్శి కాల్వ బాలాజీ మాట్లాడుతూ మన హిందూ సమాజాని బలహీన పరచడానికి లిఅహింసా పరమో ధర్మః అని సగం శ్లోకం మాత్రమే మనకి అలవాటు చేశారు, కానీ అహింసా పరమో ధర్మః ధర్మ హింసా తథైవచ అనే పూర్తి శ్లోకం ఆచరించవలసిన సమయం ఆసన్నమైంది, సంఘటిత సమాజమే నిర్మాణమే హిందు సమాజానికి రక్షణ అని గుర్తు చేశారు మరియు భాజపా మండల అధ్యక్షులు మెరుగు అంజగౌడ్ మాట్లాడుతూ భగవద్గీత అనేది జీవిత మొదటి దశలోనే చదవాల్సి పుస్తకం అని శ్రీ కృష్ణ పరమాత్మ యుద్ధం ప్రారంభానికి ముందు అశక్తుడుగా ఉన్న అర్జునుడికి హితోపదేశం చేసి యుద్ధానికి సన్నదం చేశాడు. ఈ కార్యక్రమంలో విశ్వహిందు పరిషత్ మండల అధ్యక్షులు గూడెం దేవేందర్ , తోట ధర్మేందర్ , తలారి నర్సయ్య , కొండ యాదగిరి గౌడ్ , రాము మేస్త్రీ మరియు అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## సినీ నటుడు మోహన్ బాబు జర్నలిస్టులపై జరిపిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

### రాయికల్ ప్రెస్ క్లబ్ (జేఏసీ)...




రాయికల్ డిసెంబర్ 11(జనం సాక్షి):
సినీ నటుడు మోహన్ బాబు జర్నలిస్ట్ లపై జరిపిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని రాయికల్ మండల ప్రెస్ క్లబ్(జేఏసీ)అధ్యక్ష, కార్యదర్శులు వాసరి రవి,కడకుంట్ల జగదీశ్వర్ అన్నారు.మీడియా ప్రతినిధులు,జర్నలిస్టు లపై ఇలాంటి దాడులు మీడియా స్వేచ్ఛను అణచివేతకు, ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే ప్రయత్నంగా పరిగణించబడతాయన్నారు.జర్నలిస్టులు సమస్యలను సమాజానికి అవగాహన కల్పించడంలో,ప్రజల సమస్యలను వెలుగులోకి తేవడంలో కీలక పాత్ర పోషిస్తున్నారనీ,ఇలాంటి దాడులు జరగడం ప్రజాస్వామ్య విలువలకు అవమానం అని అన్నారు. మీడియా స్వేచ్ఛను నిర్భయంగా ప్రోత్సహించేందుకు, జర్నలిస్ట్ ల హక్కులను సంరక్షించేందుకు ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.జర్నలిస్టులపై జరిగిన దాడి ఘటనపై దర్యాప్తు జరిపి, బాధ్యులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు.సినీ పరిశ్రమ, ఇతర ప్రముఖులు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ జేఏసీ కోశాధికారి మచ్చ శేఖర్,ఉపాధ్యక్షులు నాగిరెడ్డి రఘుపతి,చింతకుంట సాయికుమార్, సంయుక్త కార్యదర్శి గంగాధరి సురేష్, సాంస్కృతి కార్యదర్శి రాజు రెడ్డి,సీనియర్ పాత్రికేయులు, నిజ నిర్ధారణ కమిటీ సభ్యులు సింగిడి శంకరయ్య,నాగమల్ల శ్రీకర్,గుర్రాల వేణు, ఎండి ముజాఫర్, బొమ్మకంటి వెంకటరమణ,బొంగోని శ్రీనివాస్,పటేల్ నరేందర్ రెడ్డి,ఎండీ. రసూల్,రవి,కార్యవర్గ సభ్యులు కళ్లెం శ్రీనివాస్,ఇమ్మడి విజయ్,లింబాద్రి గౌడ్, ఉరుమడ్ల సంజీవ్,తదితరులు పాల్గొన్నారు.

## రేపు కొత్త పేట్ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ హుండీ లెక్కింపు

రాయికల్ డిసెంబర్11 (జనం సాక్షి):
రాయికల్ మండలంలోని కొత్త పేట్ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం లో హుండీ లెక్కింపు చేపట్టనున్నట్లు ఆలయ ఈ. ఓ.విక్రం, అర్చకులు చెరుకు రాజేశ్వర శర్మ తెలిపారు. ఆలయ ఆవరణలో ఉదయం 10గంటలకు ధర్మకర్తల,అధికారుల,గ్రామ నాయకుల సమక్షం లో హుండీ లెక్కింపు జరుగు తుందని వారు తెలిపారు.అలాగే రాయికల్ పట్టణం లోని ఆంజనేయ స్వామి ఆలయ హుండీ లెక్కింపు మధ్యాహ్నం 2 గంటల కు నిర్వహించ నున్నట్లు ఈ. ఓ.తెలిపారు.



# గ్యారేంటీల గారడితో అధికారంలోకి కాంగ్రెస్..

## హామీలు అమలు చేయకుండా విజయోత్సవాలా..



గోదావరిఖని, జనంసాక్షి:
రామగుండం నియోజకవర్గ యాత్ర ప్రముఖ్ మెరుగు హనుమంతుగౌడ్ ఆధ్వర్యంలో బుధవారం ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత విధానాలను నిరసిస్తూ భాజపా భారీ బైక్ ర్యాలీ చేపట్టారు.రామగుండం నియోజక వర్గంలోని వివిధ మండలాలకు చెందిన సీనియర్ నాయకులు, కార్యకర్తలు కార్యక్రమం పాల్గొన్నారు.ఎన్టీపీసీ నుండి బయలుదేరిన ర్యాలీ గోదావరిఖని చౌరస్తా మీదుగా, 5 ఇంక్లయిన్ చౌరస్తా, విఠల్‌నగర్, తిలక్‌నగర్, రమేష్‌నగర్,అడ్డగుంట పల్లి, మార్కండేయ కాలని, జిఏం కాలనీ, లక్ష్మీనగర్ చౌరస్తాలో ముగిసింది.కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారెంటీలు పూర్తిగా మోసపూరితమైనవని, అవి ప్రజలను మభ్యపెట్టడమే లక్ష్యంగా చేయబడ్డాయని రామగుండం నియోజకవర్గ నేతలు విమర్శించారు.ఈ సందర్భంగా పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కి ఏడాది కాలం గడచినప్పటికీ వారు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో విఫలమైందని అన్నారు. ప్రజలను మోసం చేస్తూ తాము పెద్దగా ఏదో సాధించినట్టు విజయోత్సవాలు జరుపుకోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. ప్రజలు భారాస సర్కారుకు బుద్ధి చెప్పి, కాంగ్రెస్ పార్టీకి అది కారం అప్పగిస్తే.. ఏడాది పాలన పూర్తవుతున్నా ఇచ్చిన ఆరు గ్యారంటీలు పూర్తిగా అమలు చేయకుండా మోసం చేస్తోందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఏడాది పాలనకే విజయోత్సవాల పేరిట ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. రైతు భరోసా, మహిళలకు రూ.2500, రూ.4 వేల పింఛన్తోపాటు యువతి యువకులకి ఇచ్చిన ఇతర హామీలు ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వాలు ఏర్పడితే ప్రజల తలరాతలు మారాలి కాని, ఇక్కడ విగ్రహాల రూపాలు మారుతున్నాయని అన్నారు.నియోజకవర్గం ప్రజలకు కాంగ్రెస్ పార్టీ వాగ్దానాల వెనుక దాగిన వాస్తవాలను తెలియజేయడానికి, వారికి బీజేపీ ఆదర్శాలను చేరువ చేసేందుకు ఈ ర్యాలీ నిర్వహించబడిందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం నడిపిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల దృష్టికి తీసుకువస్తూ, కాంగ్రెస్ విధానాల మోసాలను ఎండగట్టడం బీజేపీ బాధ్యతగా భావిస్తోంది అన్నారు. రాబోయే రోజుల్లో రామగుండం నియోజకవర్గం మొత్తం భాజపా జెండా ఎగరేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ ర్యాలీ రామగుండం ప్రజల్లో ఉత్సాహాన్ని నింపుతూ, కాంగ్రెస్ పార్టీపై నమ్మకాన్ని కోల్పోవడానికి మేల్కొలుపు అన్నారు. భాజపా పార్టీ ప్రజలకు సేవ చేస్తూ, రామగుండం నియోజకవర్గం అభివృద్ధి దిశగా నడిపేందుకు సిద్ధంగా ఉందని ఈ ర్యాలీ ద్వారా మరోసారి స్పష్టం చేసింది.

ఈ కార్యక్రమంలో కందుల సంధ్యారాణి, కాశీపేట శివాజీ, పిడుగు కృష్ణ, పెద్దపల్లి రవీందర్ , మహావాది రామన్న, జక్కుల నరహరి, మచ్చ బిశ్వాస్, జనగామ శివరాం, బూడిద రమేష్, గుండబోయిన భూమయ్య, , గోపగాని నవీన్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ గిఫ్ట్ పేరుతో విద్యార్థులకు ఉపాధ్యాయుడు బైబిల్ ఇచ్చారని ఎంఈవోకు ఫిర్యాదు

## 6 సంవత్సరాల నుండి ట్రస్ట్ ద్వారా గిఫ్ట్‌లు ఇస్తున్నాం...ఉపాధ్యాయుడు



ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 11, (జనంసాక్షి) : ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపురం ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న లింగాల రాజు అనే ఉపాధ్యాయుడు క్రిస్మస్ గిఫ్ట్ పేరుతో సుమారు 100 మంది విద్యార్థులకు బైబిల్లను పంపిణీ చేశాడని బిజెపి నాయకులు బుధవారం మండల విద్యాధికారి కృష్ణహరికి ఫిర్యాదు చేశారు. ఈ విషయాన్ని పాఠశాల విద్యార్థులు స్థానిక బిజెపి పార్టీ నాయకులకు ఫిర్యాదు చేయగా స్థానిక బిజెపి పార్టీకి చెందిన నాయకులు బొమ్మెడ స్వామి, వంగల రాజకుమార్ నారాయణపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చేరుకొని లింగాల రాజు అనే ఉపాధ్యాయుడు పంచిన గిఫ్ట్ బాక్స్‌లు విద్యార్థుల నుండి స్వాధీనం చేసుకున్నారు. బిజెపి నాయకులు ఎల్లారెడ్డిపేట మండల విద్యాధికారి కృష్ణహరికి ఫిర్యాదు చేశారు. పంపిణీకి సంబంధించిన చిత్రీకరణను, వీడియో తీసి బిజెపి నాయకులు ఎంఈఓ కు అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలో వందమంది విద్యార్థులకు క్రిస్మస్ గిఫ్ట్‌ల పేరుతో బైబిల్లను పంచిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు లింగాల రాజు పై వెంటనే విచారణ జరిపి సస్పెండ్ చేయాలని బిజెపి నాయకులు కోరారు. జిల్లా కలెక్టర్‌కు, జిల్లా విద్యాధికారికి ఈ సంఘటనపై ఫిర్యాదు చేయనున్నట్లు వారు తెలిపారు. 6 సంవత్సరాల నుండి పాఠశాల విద్యార్థులకు ట్రస్ట్ ద్వారా విద్యాపరికరాలు అందిస్తున్నారు. నారాయణ పూర్ గ్రామంలోని ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న తాను ఎలాంటి తప్పు చేయలేదని ఉపాధ్యాయుడు లింగాల రాజు అన్నారు. ట్రస్ట్ ద్వారా 6 సంవత్సరాల నుండి ఈ పాఠశాలకు ప్రతి సంవత్సరం విద్యా పరికరాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా ట్రస్ట్ ద్వారా పాఠశాలలో అదనపు తరగతి గది కూడా నిర్మించడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులకు చదువుకుంటారని ట్రస్ట్ ద్వారా సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు.ఈ రోజు క్రిస్మస్ పండుగ సందర్భంగా గిఫ్ట్‌లను ఒక పెద్ద బాక్స్‌లో పెట్టి విద్యార్థులకు పంపిణి చేయగా ఆ తరువాత అందులో చిన్న బైబిల్ ఉండడంతో వాటిని వెంటనే విద్యార్థుల నుండి సేకరించడం జరిగిందన్నారు. అనంతరం బిజెపి నాయకులకు తెలియగా వారు తనపై ఫిర్యాదు చేశారని నేను అట్టి గిఫ్ట్‌లను సేకరించానని అందులో గమనించకుండా పంపిణి చేసిన మాట వాస్తవమేనని బైబిల్ ఉందని తెలిశాక విద్యార్థుల నుండి తిరిగి తీసుకోవడం జరిగిందన్నారు. తాన తప్పు ఏది లేదని ఉపాధ్యాయుడు లింగాల రాజు తెలిపాడు.

# ప్రభుత్వ కళాశాలలో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 11, (జనంసాక్షి) : ఆర్థిక నేరాలు తెలుసుకుందాం జాగ్రత్తగా ఉందామని రాజన్నసిరిసిల్ల జిల్లా ఫైనాన్స్ లిటరేచర్ కౌన్సిలర్ టి. హరిష్‌రావు అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈమెయిల్ ద్వారా మెసేజులు ద్వారా, మోసపూరిత లింకులు పంపి ప్రజలను ఏ విధంగా మోసం చేస్తున్నారో సైబర్ నేరగాల పట్ల జాగ్రత్తగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. సైబర్ నేరగాళ్లు మేము ఎదో ఒక బ్యాంకు నుండి ఫోన్ చేస్తున్నామని చెప్పి నమ్మబలికి మీ బ్యాంక్ అకౌంట్ వివరాలు, పాన్ కార్డు వివరాలు, ఆధార్‌కార్డు వివరాలు, ఓటిపి చెప్పాలని నమ్మ బలికి, మోసపూరితంగా మాట్లాడి మన ఖాతాలో డబ్బులను ఖాళీ చేస్తారని అన్నారు.

సైబర్ నేరగాళ్ల పట్ల విద్యార్థులు జాగ్రత్త వహించాలని, విద్యార్థులలో ఎంతో అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఆధ్యాపకులు, కళాశాల ఇంచార్జీ వాసరవేణి పరుశురాములు, క్యాతం సత్యనారయణ, మాదాసు చంద్రమౌళి, నీరటి విష్ణు ప్రసాద్, చెరుకు భూమక్క, బుట్ట కవిత, ప్రవలిక, గౌతమి, గీత, సాగర్‌లు పాల్గొన్నారు.



# సమిష్టి నిర్ణయాలతో సత్ఫలితాలు..

## ◆ జనరల్ మేనేజర్ లలిత్‌కుమార్..

గోదావరిఖని, జనంసాక్షి:
సింగరేణి ఆర్జీ-1 ఏరియా జీడీకే.2 అండ్ 2ఏ ఇంక్లయిన్‌లో 'మల్టి డిపార్ట్‌మెంటల్' సమావేశం జనరల్ మేనేజర్ డి.లలిత్‌కుమార్ ఆధ్వర్యంలో మన సంస్థ,మన గని,మన బాధ్యతలను వివరించే మల్టీ డిపార్ట్మెంట్ సమావేశం మొదటి రెండవ బదిలీలలో నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యక్తలు మాట్లాడుతూ మన సంస్థ, మన గని, మన బాధ్యతలను వివరించే ఇట్టి 'మల్టి డిపార్ట్ మెంటల్ సమావేశంలో వివిధ అంశాల గురించి కమిటి సభ్యులు తెలియజెస్తూ సింగరేణి సంస్థ (ఛైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్) ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు 'మల్టి డిపార్ట్‌మెంటల్ సమావేశం' నిర్వహించారు. ఇందులో భాగంగా సంస్థ పురోభివృద్ధికి సాధించవలసిన అంశాల గురించి తెలియజేస్తూ ఉత్పత్తి ఉత్పాదకతా పెంచుకోవడం కొరకు వివిధ సెక్షన్లకు సంబంధించిన వారు ఒక సమిష్టిగా ఏర్పాడి సమాలోచనలు చేసి ఒక నిర్ణయానికి వచ్చి వాటిని అమలు చేసి వారి సలహాలు సూచనలు పరిగణలోకి తీసుకోవడం వలన సంస్థపై అంకితభావం, సమిష్టి కృషి వలన ఉత్పత్తి, ఉత్పదకతలు పెంచుటకు అవకాశం లభిస్తుందని తెలిపారు. మల్టి డిపార్ట్మెంట్ కమిటీ సభ్యులు వివిధ అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణి లోని గనులు వాటి పని తీరు గురించి వివరించడం జరిగినది. ఉత్పత్తి ఉత్పాదకత, బొగ్గు రవాణా, నెలల వారిగా నిర్ధేశించిన బొగ్గు ఉత్పత్తి, రవాణా సాదించుటకు ప్రణాళికల గురించి వివరించారు.ఈ ఆర్థిక సంవత్సరం ఆర్.జి 1 ఏరియాకు నిర్ధేశించిన ఉత్పత్తి పెంపునకు తీసుకోవలసిన ప్రణాళికల గురించి వివరించారు.అనంతరం ఉద్యోగులచే రక్షణ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఎఐటియుసి బ్రాంచి సెక్రటరీ అరెల్లి పోషం, ఏరియా ఇంజనీర్ డి.వి.రావు, ఐఇడి ఎజియం ఆంజనేయులు, డిజీయం పర్సనల్ కిరణ్‌బాబు, రమేష్‌బాబు యస్.ఓ.యం, అల్లావుద్దీన్, కాలరీ మేనేజర్, వెంకటేశ్వర్లు, సేఫ్టీ ఆఫీసర్, సెక్షన్ ఇన్చార్జ్ శంకర్, సంక్షేమాదికారి గణేష్, రంగు శ్రీను, ఎగ్జిక్యూటివ్ స్టాఫ్, సూపర్వైజర్ స్టాఫ్, టెక్నీషియన్స్, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతోనే ఉన్నత శిఖరాలకు..

రామడుగు(జనంసాక్షి):
విద్యార్థి దశలో క్రమశిక్షణతో చదివితే మంచి ఉద్యోగంతో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని సరస్వతి ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ అన్నారు. రామడుగు మండలం వెలిచాలకు చెందిన చాట్ల భువన ఇటీవల ప్రకటించిన గ్రూప్-4 ఫలితాల్లో కమర్షియల్ ట్యాక్స్ జూనియర్ అసిస్టెంట్ గా సెలెక్ట్ కాగా సరస్వతి హైస్కూల్లో బుధవారం ఆమెను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువన గవర్నమెంట్ ఉద్యోగం సాధించి ఊరికి, తాను చదువుకున్న స్కూల్‌కు మంచిపేరు తీసుకురావడం గర్వంగా ఉందన్నారు. అనంతరం ఆమెను శాలువా, బొకే, మెమొంటోతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయుడు చాట్ల ఆనందం, స్కూల్ కో కరస్పాండెంట్ ఉప్పుల సత్యం, టీచర్స్ పాల్గొన్నారు.



## బైక్ ర్యాలీ విజయవంతం తో బిజెపిలో నూతనోత్తేజం: కూకట్ల నాగరాజు



సుల్తానాబాద్,డిసెంబర్ 11(జనంసాక్షి) : కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీ పథకాల వైఫల్యాలపై, మంగళవారం నిర్వహించిన బైక్ ర్యాలీతో బిజెపి పార్టీలో నూతనొత్తేజం కలిగిందని బిజెపి మున్సిపల్ అధ్యక్షులు కూకట్ల నాగరాజు స్పష్టం చేశారు. 6 గ్యారంటీలు 66 అబద్ధాల పేరుతో బిజెపి పార్టీ పిలుపుమేరకు, స్వచ్ఛందంగా తరలివచ్చి బైక్ ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్తకు, నాయకులకు, పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు కూకట్ల నాగరాజు పేర్కొన్నారు. పెద్దపల్లి పార్లమెంటు బిజెపి అభ్యర్థి గోమాస శ్రీనివాస్ తో పాటు, దుగ్యాల ప్రదీప్ కుమార్, గొట్టిముక్కల సురేష్ రెడ్డి తదితరులు హాజరై బైక్ ర్యాలీలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. రానున్న రోజులలో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారమే లక్ష్యంగా పలు ప్రణాళికలు పార్టీ అధిష్టానం చేపడుతోందని, కూకట్ల నాగరాజు తెలిపారు. సుశిక్షితులైన బిజెపి కార్యకర్తలు, నాయకులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, స్థానిక సంస్థలు, మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలని నాగరాజు పిలుపునిచ్చారు.

## గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో క్షయ వ్యాధిపై అవగాహన సదస్సు



సుల్తానాబాద్, డిసెంబర్ 11 (జనంసాక్షి) : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గర్రెపల్లి వైద్యులు అనుదీప్ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని సాంబయ్య పల్లి, గొల్లపల్లి గ్రామాలలో క్షయ వ్యాధిపై అవగాహన, నివారణపై విస్తృత ప్రచారం నిర్వహించి, ప్రజలను చైతన్యం చేశారు. ఈ సందర్భంగా టీవీ అనుమానితులను గుర్తించి, స్పూటం శాంపిల్స్ సేకరించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సూపర్వైజర్ వెంకట్ రెడ్డి, టిబి సూపర్వైజర్ సురేందర్, ఏఎన్ఎం స్వరూప, ఆశా కార్యకర్త కళావతి తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవాలయంలో అన్నదానం చేసిన గుజ్జ రామారావు దంపతులు



సుల్తానాబాద్,డిసెంబర్ 11(జనంసాక్షి) : మున్సిపల్ పరిధిలోని శాస్త్రినగర్ లో నిత్యాన్నదాన కార్యక్రమంలో భాగంగా, మండలంలోని సుద్దాల గ్రామానికి చెందిన గుజ్జ రామారావు దంపతులు అయ్యప్ప స్వామి మాల ధార భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గురు స్వామి మిట్టపల్లి మురళి, మహేందర్, వేగోళం శంకర్ గౌడ్ తో పాటు అయ్యప్ప మాలధార భక్తులు పాల్గొన్నారు.

## సెకండ్ క్లాస్ స్పెషల్ జ్యూడీషియల్ మెజిస్ట్రేట్ నియామకం



సుల్తానాబాద్,డిసెంబర్ 11 (జనంసాక్షి) : సుల్తానాబాద్ కోర్టు సెకండ్ క్లాస్ స్పెషల్ జ్యూడీషియల్ మెజిస్ట్రేట్ గా సీనియర్ న్యాయవాది నేరెళ్ళ శంకరయ్య ను నియమిస్తూ పెద్దపల్లి జిల్లా జడ్జి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు బుధవారం సుల్తానాబాద్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ సమక్షంలో శంకరయ్య పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జడ్జి గణేష్ తో కలిసి పలువురు న్యాయవాదులు శంకరయ్య ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు, కార్యదర్శి జోగుల రమేష్, ఏజీపీ దూడం ఆంజనేయులు , మేకల తిరుపతిరెడ్డి, బాలకృష్ణ ప్రసాద్, ఆంజనేయులు, దివాకర్ రావుతో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.




## వ్యాచరచన పోటీల్లో ఐపీఎస్ విద్యార్థులు ప్రతిభ

సుల్తానాబాద్,డిసెంబర్ 11(జనంసాక్షి) : టాటా కంపెనీ వారు నిర్వహించిన టాటా బిల్డింగ్ ఇండియా స్కూల్ ఎస్సే కాంపిటీషన్ వ్యాచరచన పోటీల్లో స్థానిక స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల ఆరుగురు విద్యార్థులు ఎర్ర శ్రీ నిత్య, రిషి వరుణ్, అన్విత, ప్రీతం రావు, విషిత శ్రీ, సాహిత్య అత్యంత ప్రతిభ కనబరిచి మొదటి బహుమతి, రెండో బహుమతి అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ మున్సిపాలిటీలో వార్డ్ అధికారుల రాసలీలల కరపత్రం

సుల్తానాబాద్,డిసెంబర్ 11(జనంసాక్షి) : సుల్తానాబాద్ మున్సిపాలిటీలో వార్డు అధికారుల రాసలీల పేరుతో ముద్రించిన కరపత్రం బయటకు రావడంతో, కళంకం సృష్టించింది. మున్సిపాలిటీలో ఏమి జరుగుతుందన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు పరిష్కరించాల్సిన వార్డుఅధికారులు, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ, ఇష్టారాజ్యంగా విధులు నిర్వహిస్తున్నారన్న విమర్శలకు ఆజ్యం పోస్తున్నాయి. సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయంలో వార్డు ఆఫీసర్లతోపాటు సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు మున్సిపల్ లో జరుగుతున్న, వార్డు ఆఫీసర్ల విధులపై, సిబ్బంది విధుల నిర్వహణపై పర్యవేక్షణ ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు ప్రజలు పేర్కొంటున్నారు. ప్రజా సమస్యలను పక్కకు పెట్టి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న సిబ్బందిపై తగు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ ప్రజలు కోరుతున్నారు.

## వాహనదారులు సరైన ధ్రువపత్రాలు కలిగి ఉండాలి




చిగురుమామిడి, డిసెంబర్ 11(జనం సాక్షి) రహదారిపై ప్రయాణం చేస్తున్న ప్రతి వాహనదారుడు వాహనానికి సంబంధించిన పత్రాలు అన్నింటిని కలిగి ఉండాలని చిగురుమామిడి ప్రొబిషనరీ ఎస్సై అరుణ్ తెలిపారు. మండలంలోని సీతారాంపూర్ స్టేజి వద్ద వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు జరిపి, రోడ్డు భద్రత కు సంబంధించిన పలు సూచనలు చేశారు. ఆయన వెంట కానిస్టేబుళ్ళు, హోంగార్డులు ఉన్నారు.

### జాతి ఆడదూడలకు

## కృత్రిమ గర్భధారణ వల్లే మేలు

### ముత్తారం మండల పశువైద్యాధికారి కళ్యాణి...

ముత్తారం డిసెంబర్ 11(జనంసాక్షి )పాడి రైతులు జాతి ఆడదూడాలకు కృత్రిమ గర్భధారణ చేసుకోవాలని పశు వైద్యాధికారి కళ్యాణి సూచించారు. బుధవారం కరీంనగర్ ఉమ్మడి జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ సూపర్ వైజర్ రాఘవ అధ్వర్యంలో మచ్చుపేట గ్రామం లో ఉచిత పశువైద్య శిబిరం సందర్భంగా పాడి రైతులకు కృత్రిమ గర్భధారణ పై అవగాహన కల్పించారు. కృత్రిమ గర్భధారణ ద్వారా అధిక పాల దిగుబడి పేరుగుతుందని, మేలుజాతి దూడలు జన్మిస్తాయని మండల పశు వైద్యాధికారి డాక్టర్ కళ్యాణ్, వెటర్నరీ అసిస్టెంట్ రేఖరాణి కలసి పాడి రైతులకు అవగాహన కల్పించారు. సూపర్ వైజర్ రాఘవ మాట్లాడుతూ గొపాలమిత్ర ద్వారా 90% ఆడ దూడలు జన్మించే వీర్యం అందుబాటులోకి వచ్చిందాని దాని విలువ 675 రూపాయలు, కాని పాడి రైతులకు సబ్సిడీపై 250 రూపాయలకే, ముర్రా,సాహివాల్,గిర్,హెచ్. ఎఫ్,జేర్సీ, జాతులు అందిస్తున్నామని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గర్భకోశం వ్యాధి చికిత్సలు.38, కృత్రిమ గర్భధారణ.2 దూడలకు నట్టల నివారణ మందులు.36. పశువులకు సాధారణ చికిత్స..21 అందించారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్రులు సారయ్య, రాములు, పశు సంవర్ధక సిబ్బంది వెంకటేష్ పాడి రైతులు పాల్గొన్నారు.



## మహిళా ఉద్యోగులకు కౌన్సిలింగ్

రామగిరి, డిసెంబర్ 11(జనంసాక్షి) : సింగరేణి సంస్థ రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలో బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్ గా విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులు గనులు, విభాగాలలో వారికోసం గుర్తించబడిన హోదాలలో పనిచేస్తూ, పదోన్నతులు పొందేందుకు ఉన్నటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని రామగుండం-3 ఏరియా ఎస్వోటుజియం గుంజపడుగు రఘుపతి అన్నారు. రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జి.యం. కార్యాలయంలో ని వివిధ విభాగాల్లో బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్ గా విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులకు బుధవారం నాడు సంబంధిత కమిటీ ఆధ్వర్యంలో జి.యం. కార్యాలయం నందు కౌన్సెలింగ్ నిర్వహించారు. వారికి సర్ఫేస్ లో పని చేసేందుకు వీలుగా ఉన్నటువంటి 16 రకాల పోస్టుల గురించి క్షుణ్ణంగా తెలియజేసి, ఆ హోదాలలో ఉండే పని విధానాన్ని కూడా వివరించారు. ఈ కౌన్సిలింగ్ కు మొత్తం 16 మంది మహిళా బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్ ఉద్యోగులు హాజరయ్యారు. దీని ఆధారంగా మహిళా ఉద్యోగులు ఎంచుకున్న పోస్టులకు సంబంధించిన శిక్షణను అందించి, విధులకు పంపించడం జరుగుతుందని అన్నారు. కావున మహిళా ఉద్యోగులందరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థిక ప్రయోజనం తో పాటు, భవిష్యత్తులో పదోన్నతులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఈ డిజియం కె.చంద్రశేఖర్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కృపానంద్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభించిన మంథని మున్సిపల్ చైర్ పర్సన్

మంథని, (జనంసాక్షి) : మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా సీఎం కప్ - 2024 మంథని మున్సిపల్ స్థాయి కబడ్డీ, కో-కో,వాలీబాల్ పోటీలను ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ లెవెల్ సీఎం కప్-2024 క్రీడల పోటీలను బుధవారం మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమా సురేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ%ొ% మంత్రి శ్రీధర్ బాబు సహకారం క్రీడాకారులకు ఎప్పుడు ఉంటుందని. క్రీడాకారులకు సౌకర్యాలు కల్పిస్తూ అభివృద్ధి పరంగా ముందుకు సాగుతున్నారని అన్నారు. విద్యార్థులు గెలుపోటములు సాధారణంగా భావించి గెలిచినవారు రాబోయే కాలంలో రాష్ట్రస్థాయి జాతీయస్థాయి మరియు అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదగాలని భవిష్యత్తులో మన ప్రాంతానికి, మీ ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటున్నానని అదేవిధంగా ఓడిపోయినవారు ఓటమిని గెలుపుకు తొలిమెట్టుగా భావించి నిరుత్సాహపడకుండా మరింత క్రీడా నైపుణ్యంతో రాణించాలని క్రీడారంగంలో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, కౌన్సిలర్స్ వి కె రవి, చొప్పకట్ల హనుమంతు, గుండా పాపారావు, మున్సిపల్ కమిషనర్ మనోహర్, ప్రభుత్వ హై స్కూల్ హెచ్ఎం సురేష్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## పేదలకు అండగా మంత్రి శ్రీధర్ బాబు



మంథని, (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గ పరిధిలోని మహాదేవపూర్ మండలంలోని అంబటిపల్లి గ్రామానికి చెందిన గోల్కొండ ఎల్లమ్మ కు 2.50 లక్షల ఎల్ ఓ సి మంజూరు చేసి ఇప్పించారు. ఎల్లమ్మ నిమ్స్ ఆసుపత్రి లో కిడ్నీ సంబంధిత అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎం సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్త%శీ% వీరికి 2.50 లక్షల రూపాయలు మంజూరు చేయించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు బుధవారం వారికి ఎల్ఓసి మంజూరు కాపీని హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు సదరు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

## జర్నలిస్ట్ పై దాడి అమానుషం



**- దోనికేనా పూర్ణ చందర్ గౌడ్**

హుజురాబాద్, డిసెంబర్ 11 (జనం సాక్షి ) : Tv9 జర్నలిస్ట్ రంజిత్ పైన 70 సంవత్సరాలు ఉన్న మోహన్ బాబు దాడి చేయటం హెయమైన చర్య అని అమ్ ఆద్మీ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి దొనికెన పూర్ణచందర్ గౌడ్ అన్నారు. సినీ ఇండస్ట్రీ లో పెద్దమనిషి ల చలామణి అవుతున్న మోహన్ బాబు విచక్షణ కోల్పోయి జర్నలిస్ట్ ల పైన దాడి చేయటం ఈ సమాజం తల దించుకునే చర్య అని అన్నారు. ఆంధ్ర లో ఏ పార్టీ అధికారం లో ఉంటే వారిని ప్రసన్నం చేసుకొని వందల కోట్లు పోగుచేసుకున్న ఆయనకు నేను ఏది చేసిన చెల్లుతుంది అని ధీమాతో ఉన్నారని పేర్కొన్నారు. డబ్బు అహంకారం తో ఒక అయ్యప్ప దీక్ష లో ఉన్న రంజిత్ అనే జర్నలిస్ట్ పైన దాడి చేయటం సిగ్గుమాలిన చర్య అన్నారు. తక్షణమే నిధితుణ్ణి ఎలాంటి ప్రలోబాలకు లొంగకుండా అరెస్ట్ చేయాలనీ డిమాండ్ చేశారు. దీనిపైన సినీ పరిశ్రమ, మా అసోసియేషన్ స్పందించకుంటే ఆమ్ ఆద్మీ పార్టీ తరపున తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

### టిటిడి బోర్డు నెంబర్ నర్సిరెడ్డిని కలిసిన యూత్ కాంగ్రెస్ నాయకులు

**టేకుల శ్రావణ్**



హుజురాబాద్, డిసెంబర్ 11 (జనం సాక్షి ) : తిరుమల తిరుపతి దేవ స్థానం పాలక మండలి సభ్యులు (టీటీడీబోర్డు మెంబర్ )నన్నూరి నర్సిరెడ్డి ని హుజురాబాద్ యూత్ కాంగ్రెస్ నాయకులు టేకుల శ్రావణ్ హైదరాబాద్ లో కలిశారు. బుధవారం హైదరాబాద్ లోని ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు. అనం తరం టేకుల శ్రావణ్ మాట్లాడుతూ... పార్టీలకు అతీతంగా అందరితో కలిసి మెలిసి ఉండే మంచి మనసున్న వ్యక్తి నర్సిరెడ్డినీ చాలా రోజుల తర్వాత కల వడం ఆనందంగా ఉందని అన్నారఈ కార్యక్రమంలో ఇప్పలపల్లి చంద్ర శేఖర్, అల్లెపువిజయ్, ఆకునూరి అజిత్,కమటం సందీప్ తదితరులు ఉన్నారు.

### గురుకులాలను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రిన్సిపాల్ శ్రీనాథ్**



మంథని, (జనంసాక్షి) : విద్యార్థులు గురుకులాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని గురుకుల ప్రిన్సిపాల్ శ్రీనాథ్ పేర్కొన్నారు. బుధవారం మంథని పట్టణం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల (బాలురు)లో ప్రిన్సిపల్ శ్రీనాథ్ ఆధ్వర్యంలో పాఠశాలలోని విద్యార్థులకు పాఠ్యపుస్తకాల బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనాథ్ మాట్లాడుతూ.. గురుకులాలను ప్రతి ఒక్క విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.కష్టపడే తత్వం అలవర్చుకొని విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పరచుకొని ముందుకెళ్లాలని ఆయన సూచించారు. ప్రభుత్వం విద్యార్థుల ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని ప్రతి సౌకర్యాన్ని అందజేస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రిన్సిపల్ సరిత, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ రమేష్, బోధన బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన కంపెనీ స్థాయి అథ్లెటిక్స్, స్విమ్మింగ్, త్రో బాల్ పోటీలు




రామగిరి, డిసెంబర్ 11(జనంసాక్షి) : క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి, కోల్ ఇండియా స్థాయిలో సింగరేణి సంస్థ పేరు నిలబెట్టాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు. రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు రోజులుగా నిర్వహించిన కంపెనీ స్థాయి అథ్లెటిక్స్, స్విమ్మింగ్, త్రో బాల్ పోటీలలో భాగంగా బుధవారం రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటల పోటీలలో గెలుపు ఓటములు తాత్కాలికమని, కావున క్రీడాకారులు పట్టు వదలకుండా సాధన చేస్తే విజయం తప్పకుండా వరిస్తుందని అన్నారు. క్రీడాకారులు క్రమం తప్పకుండా సాధన చేస్తూ కోల్ ఇండియా స్థాయి పోటీల్లో రాణించి సంస్థకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ పోటీలను నిర్వహించ డంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, విజయవంతం చేయడంలో కృషి చేసిన నిర్వాహకు లందరికీ అభినందనలు తెలిపారు. ఈ పోటీలలో పాల్గొన్న క్రీడాకారులు వారి అభిప్రాయాలను తెలియజేస్తూ పోటీల సందర్భంగా చాలా చక్కని వసతులు, ఏర్పాట్లు చేశారని అన్నారు. ఎలాంటి విభేదాలకు తావివ్వకుండా నిర్వాహకులు ఈ పోటీలను నిర్వహించడం సంతోషకరమన్నారు. ఈ పోటీల్లో బెల్లంపల్లి-మందమర్రి, శ్రీరాంపూర్, రామగుండం - 1%డ%2, రామగుండం 3 -భూపాలపల్లి, మణుగూరు-ఇల్లందు, కార్పొరేట్-కొత్తగూడెం రీజియన్ల నుండి సుమారు 300 మంది క్రీడాకారులు 49 విభాగాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రారెడ్డి, ఎన్. శ్రీనివాసరావు, అధికారుల సంఘం అధ్యక్షుడు సి.హెచ్. వెంకటరమణ, ఎస్వోటుజియం జి.రఘుపతి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, అధికారులు షబ్బీరుద్దీన్, గుర్రం శ్రీహరి, గౌరవ కార్యదర్శి వి.సునీల్ ప్రసాద్ , అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్వైజర్ జాన్ వెస్లి, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ నరసింహ రెడ్డి, ఇతర అధికారులు, స్పోర్ట్స్ సూపర్వైజర్లు, కార్మిక సంఘాల నాయకులు, సీనియర్ క్రీడాకారులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## నేడు కమాన్ పూర్ పోలీస్ స్టేషన్ లో ఇసుక వేలం పాట..!

మంథని, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ పోలీస్ స్టేషన్ లో గల ఒక ట్రాక్టర్ ఇసుకను ఈ నెల 12న గురువారం వేలం వేయనున్నట్లు తహసిల్దార్ వాసంతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇసుకను బహిరంగ వేలంలో అమ్ముటగాను క్రింద పరచిన ప్రదేశం అనగా పోలీస్ స్టేషన్ కమాన్ పూర్ ఆవరణలో గల ఇసుక వేలం వేయడం జరుగుతుందని తెలిపారు. గురువారం 11 గంటలకు పోలీస్ స్టేషన్ ఆవరణలో వేలం వేయడం జరుగుతుందని ఆసక్తి గలవారు వారి యొక్క జీఎస్టీ లైసెన్స్ తో హాజరుకావాలని పేర్కొన్నారు. అలాగే నిర్ణయించిన ప్రకారం 500 రూపాయలు ధరావత్తు కట్టుటకు సిద్ధపడి హాజరు కావాల్సి ఉంటుందని వెల్లడించారు. ఈ వేలంలో పాల్గొనేవారు రిటర్న్ కాపి సమర్పించవలెను. వేలం దక్కని వారికి వేలం ముగిసిన అనంతరం చెల్లించిన పైకమును రసీదు తీసుకొని సొమ్ము తిరిగి ఇవ్వబడునని తెలిపారు. ఎక్కువ పాట పాడిన వారికి ఇసుక స్వాధీనపరచుట జరుగుతుందని పేర్కొన్నారు. ఆసక్తి గలవారు వేలం పాటలో పాల్గొనాలని కోరారు.

### ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసిన ఏడిఏ



మంథని, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా మంథని లోని ఎరువులు విత్తనాల షాపులను బుధవారం మంథని ఏడిఏ ఎన్. అంజని తనిఖీ చేశారు. అన్ని షాపులను సందర్శించి అక్కడ కొనుగోలు చేస్తున్న రైతులకు రసీదులు లేకుండా కొనుగోలు చేయరాదని తెలియజేశారు. డీలర్లందరికీ సరియైన కాగితాలు లేకుండా విక్రయాలు జరపకూడదని ఆదేశాలు జారీ చేశారు.

## పెద్దమ్మతల్లి ఆలయంకు రూ 20వేల ఆర్థిక సహాయం

ఎడపల్లి, డిసెంబర్ 11 ( జనంసాక్షి ) : ఎడపల్లి మండలం కుర్నాపల్లి గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన శ్రీ పెద్దమ్మ తల్లి దేవి ఆలయంకు బుధవారం బిజెపి సీనియర్ నాయకులు కందగట్ల రాంచందర్ (అన్నాసేట్) 20వేల రూపాయలు విరాళంను అందజేశారు. ఈ కార్యక్రమంలో కుర్నాపల్లి గ్రామ ముదిరాజ్ సంఘం సభ్యులు, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లెపూల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



### ఎంసీసీ అటెండర్ ల సమస్యలను పరిష్కరించాలని వినతి



ఎడపల్లి, డిసెంబర్ 11 ( జనంసాక్షి ) : ఎంసిసి అటెండర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జగ్గారెడ్డికి వినతిపత్రం అందించారు. ఎంసీసీ అటెండర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కే మాధవ్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధిహామీ పథకం ఎంసీసి అటెండర్లు గా 540 మంది పనిచేస్తున్నారని ఈ మేరకు వారికి న్యాయం చేయాలని జగ్గారెడ్డిని కోరారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి స్పందిస్తూ అటెండర్ల సమస్యలను పంచాయతీరాజ్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు మాధవ్ వివరించారు.

## జూబ్లీ నగర్ లో యూనిసెఫ్ దినోత్సవం



కరీంనగర్ ప్రతినిధి, డిసెంబర్ 11 (జనంసాక్షి): కరీంనగర్ రూరల్ మండలం జూబ్లీ నగర్ అంగన్వాడి కేంద్రంలో బుధవారం ఎన్ఎస్ఎఫ్ దినోత్సవ వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా చిన్నారులకు బిస్కెట్స్, ఆట బొమ్మలు, బెలూన్లు యూనిసెఫ్ జిల్లా కోఆర్డినేటర్ కిషన్ స్వామి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సంజీవరావు, ఎస్ పి ఎం కోఆర్డినేటర్ రమేష్, పంచాయతీ కార్యదర్శి రమాదేవి, అంగన్వాడి టీచర్లు, కారోబార్ తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి, కేసు నమోదు

చిగురుమామిడి, డిసెంబర్ 11(జనం సాక్షి) మండలంలోని బొమ్మనపల్లి గ్రామానికి చెందిన దరిపల్లి రాజు అనే యువకుడు మోటారు సైకిల్ పైన సుందరగిరి వైపు వెళ్తుండగా ప్రభుత్వ పాఠశాల ముందు టాటా ఏస్ వాహనం అతి వేగంగా ఢీ కొనడంతో తీవ్రంగా గాయపడి, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మరణించినట్లు మృతుని భార్య దరిపల్లి జ్యోష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు టాటా ఏస్ డ్రైవర్ కొంకట రాజు మరియు యజమాని కొంకట శ్రీనివాస్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బండి రాజేష్ తెలిపారు.

### బైండోవర్ ఆంక్షలు ఉల్లంఘించిన ఇద్దరు మహిళలకు జైలు శిక్ష..

గోదావరిఖని, జనం సాక్షి:రామగుండం మండలం పీకే రామయ్య కాలనీకి చెందిన దేదావత్ మారు మరియు మాలోత్ మంజుల అనే మహిళలు బైండోవర్ ఆంక్షలు ఉల్లంఘించి నాటుసారా విక్రయించినందుకు జైలు శిక్ష విధించినట్లు ఎక్సైజ్ సీఐ మంగమ్మ తెలిపారు.గతంలో రామగుండం తహశీల్దార్ ఎదుట హాజరుపరిచి బైండోవర్ చేయడం జరిగిందన్నారు. ఇటీవల ఈ ఇద్దరు మహిళలు బైండోవర్ ఆంక్షలను ఉల్లంఘించి నాటుసారా అమ్మకాలు చేయడంతో కేసు నమోదు చేసి రామగుండం తహశీల్దార్ ఎదుట హాజరుపరిచగా లక్ష రూపాయలు జరిమానా విధించగా జరిమానా కట్టనందుకు రామగుండం తహశీల్దార్ జైలు శిక్ష విధించినట్లు తెలిపారు. ఎవరైనా నాటుసారా విక్రయించినా, రవాణా చేసినా, తయారు చేసినా లక్ష రూపాయలు జరిమానా లేదా ఏడాది జైలు విధించబడుతుందనని సీఐ మంగమ్మ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాస్, సిబ్బంది హెడ్కానిస్టేబుల్ ఖాదిర్ కానిస్టేబుళ్లు శ్రీలత, శ్యామల , నరేష్ పాల్గొన్నారు.